సంపుటం 11 సంచిక 319

స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

2—12—1958 హైదరాబాద్ మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

గాంధీజీ ఆశించిన భారతదేశం

బొంబాయి, డిసెం 1: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ నేడిక్కడ "గాంధీజీ మన మేమిచేయాలని ఆశించిఉంటారు?" అనే అంశంపై భారతీయ విద్యాభవన్ ఏర్పాటుచేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ దేశం పురోగమించి, బలపడి వ్యక్తి స్వేచ్ఛకు భంగం లేనివిధంగా ఉండాలని గాంధీజీకోరుకుండే వారన్నారు. గాంధీజీ బోధనల్ని సరిగా అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డా॥ కె. ఎం. మున్షీ అధ్యక్షతవహించారు. కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ గాంధీజీ నైతిక విలువలకు ప్రాధాన్యము నిచ్చేవారన్నది.

కార్పొరేషన్‌కు గ్రాంటు: ముఖ్యమంత్రికివిజ్ఞప్తి

హైదరాబాద్, డిసెం 1: హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రతినిధివర్గం మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ నాయకత్వంలో నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డినికలసి ఏటా ప్రభుత్వం కార్పొరేషన్‌కు యిస్తున్న రు. 10 లక్షల సహాయాన్ని మరో మూడేళ్ళ కాలం పొడిగించి కార్పొరేషన్ యీ లోగా స్వంతంగా అంత మొత్తాన్ని సమకూర్చుకొనేటట్లు రోహదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఒక మెమోరాండంను సమర్పించినది. ముఖ్యమంత్రి సావధానంగావిని సానుభూతితో యీ విజ్ఞప్తిని పరిశీలిస్తానని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

దేశంపురోగమించాలంటేఆహారసమస్యసవాలునుఎదుర్కోవాలి

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల గడువు పొడిగింపు

బిల్లుకు రాష్ట్రశాసనసభ ఆమోదం: జిల్లాపరిషత్తుల బిల్లు సెలక్టు కమిటీకి వెళ్ళవచ్చునని సూచన

[మా అసెంబ్లీ విలేఖరి]

హైదరాబాద్, డిసెం 1

ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని ఈ నెల 10 వ తేదీ నుండి ఒకసంవత్సరం పాటు పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు ఆమోదించింది.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ సంజీవయ్య ఈ బిల్లును ప్రతిపాదిస్తూ బల్వంతరాయ్ కమిటీ సిఫారసులపై అధికార వికేంద్రీకరణకు జిల్లా బోర్డులస్థానే జిల్లాపరిషత్‌లను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని అన్నారు. ఆబిల్లుకూడ సిద్ధంగా ఉన్నదనీ, ప్రస్తుత శాసనసభా సమావేశాలలోనే ప్రతిపాదించబడుతుందనీ ఆయన అన్నారు. వచ్చే ఏప్రిల్‌లో బహుశా జిల్లాపరిషత్‌లు ఏర్పడవచ్చు. జిల్లా పరిషత్‌లు ఏర్పడిన రోజున వాటికి జిల్లా బోర్డుల అధికారాల్ని అప్పగించడానికి కూడ బిల్లులో అవకాశమున్నది.

శ్రీ వెల్లంకివిశ్వేశ్వరరావు(కమ్యూ) స్పెషల్ ఆఫీసర్లు యితరపనులతో సతమతమవుతూ జిల్లాబోర్డులపట్ల ఎట్టి శ్రద్ధనూ చూపలేకపోతున్నారన్నారు.

శ్రీ ఎన్-పి- వెంగల్రాయనాయుడు (కాం) స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని 1962 వరకూ పొడిగించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో జిల్లాపరిషత్తుల్ని ఏర్పాటుచేయగలదా అనే సందేహం వస్తున్నది-

శ్రీ గులకోట నరసింహమూర్తి [స్వ] స్పెషల్ ఆఫీసర్‌గా అనధికార వ్యక్తిని నియమించాలిగాని కలెక్టర్‌పై అధికారాన్ని వేయరాదన్నారు.

శ్రీ బి-వి- శివయ్య (కాం) కూడ జిల్లాపరిషత్తులు ఏర్పడేవరకూ జిల్లా బోర్డులస్థానే యితర ప్రజాస్వామ్య సంస్థల్ని ఏర్పరచాలన్నారు.

డా॥ ఎ-బి- వాగేశ్వరరావు(మాజీ మంత్రి) జిల్లా పరిషత్తుల్ని వెంటనే రద్దుచేస్తే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏప్రిల్ నాటికి వాటిని ఏర్పాటు చేయవచ్చునని, స్పెషలాఫీసర్ల పదవీకాలాన్ని అప్పటి వరకూ మాత్రమే పొడిగించాలనీ అయనన్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య [స్వ] జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల నిరంకుశపాలనకు స్వస్తిచెప్పాలనిరోరే ప్రజలు వారి పదవీకాలాన్ని పొడిగించడానికి విముఖులన్నారు.

శ్రీ కానేటి వీరరాఘవులు [కాం] బిల్లును బలపరుస్తూ ప్రభుత్వాన్ని యీ విషయమై విమర్శించడం ధర్మం కాదన్నారు.

శ్రీ బస్వారెడ్డిశంకరయ్య [కమ్యూ] స్పెషల్ ఆఫీసర్ల పాలనక్రింద జిల్లా బోర్డులపరిపాలనచెడిపోయినదన్నారు.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి [సో] జిల్లా పరిషత్తులు ఎప్పుడు ఏర్పాటు చేయబడతాయో ప్రభుత్వం స్పష్టపరచాలన్నారు.

శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు [కాం] 1959 నుండే ప్రభుత్వం జిల్లాబోర్డుల్ని పొడిగిస్తూ వస్తుందన్నారు. ఒక సంవత్సరం వరకూ పొడిగించవలసిన అవసరం యిప్పుడులేదన్నారు.

శ్రీ రంగనాథరావు [కమ్యూ] వెంటనే జిల్లాపరిషత్తుల్ని నెలకొల్పాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చర్చలో జోక్యం కల్గించుకొని స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని 1959 ఏప్రిల్ వరకూ మాత్రమే పొడిగించాలనే సూచనను నిరాకరించారు. జిల్లా పరిషత్తుల బిల్లు సెలక్టు కమిటీకి పంపబడుతుందన్నారు. అందువలన బడ్జెట్ సెషన్‌కు ముందు అది ఆమోదించబడే అవకాశం లేదన్నారు. అందువలన సభ యీ బిల్లును ఆమోదించాలన్నారు.

1959 మార్చినుండి జూన్ వరకే స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించాలనే ప్రతిపక్ష సవరణల్ని నోటిమాట ఓటుతో సభ తోసివేసింది. నోటిమాట ఓటుతోనే సభ బిల్లును ఆమోదించింది.

రొళ్ళపు గ్రాంటుల రద్దు బిల్లు

హైదరాబాద్ [రొక్కపు గ్రాంటుల రద్దు] చట్టం 1952 కు సవరణ తేవడానికి ఉద్దేశించిన బిల్లు ప్రథమ రీడింగ్‌ను సభ ఆమోదించినది.

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట రావు యీ బిల్లును ప్రతిపాదిస్తూ బిల్లు ఆవశ్యకతను వివరించారు. హైకోర్టు సూచించిన రాజ్యాంగ సంబంధమైన లోపాల్ని తొలగించడానికే యిది ఉద్దేశించ బడిందన్నారు.

చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులు ధనిక మన్సబ్‌దార్లకు తక్కువ రేటులోనే పరిహారాన్ని వ్వాలన్నారు.

శ్రీ కె. ఆనందరావు శ్రీ జి. ఎల్లమందారెడ్డి, కె. రామచంద్రారెడ్డి, బస్వారెడ్డి శంకరయ్య [కమ్యూ] యీ బిల్లుపై ప్రసంగించారు.

రాజ్యాంగం ప్రకారం నష్ట పరిహారం చెల్లించకుండా ఉండే మార్గం లేదని రెవిన్యూ మంత్రి అన్నారు. ఈ బిల్లుకింద మన్సబ్‌దార్ల వార్షిక గ్రాంటులకు నాల్గురెట్ల మొత్తం పరిహారంగా చెల్లించబడుతుందన్నారు.

సభ రేపు సమావేశమైనప్పుడు క్లాజువారీ చర్చ జరుగుతుంది.

గోహత్య నిషేధ ఆవశ్యకత

విజయవాడ సభలో పలువురి ప్రసంగాలు

విజయవాడ, డిసెం 1

నిన్న సాయింత్రం గాంధీపార్కులో విజయవాడ మునిసిపాలిటీ మాజీ చైర్మన్, ప్రజాపార్టీ కార్యదర్శి అయిన డా॥ టి.వి.ఎస్. చలపతిరావు అధ్యక్షతలో గోహత్యానిరోధ సమితి యాజమాన్యంలో బహిరంగ సభ జరిగింది.

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘాధ్యక్షుడు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావు, ఎం. కోటేశ్వరరావు, డి- శేషగిరిరావు, ఎస్. శ్రీనివాస శర్మ, ఆర్. ఎస్. హల్దికర్, ఎస్. సుబ్బారావు, ఎం. శ్రీ రామమూర్తి, టి. ఎల్. నారాయణ, శ్రీమతి పి. సుందరమ్మ ప్రసంగిస్తూ గోహత్యను నిషేధించ వలసిన ఆవశ్యకతను వివరించారు.

మధ్యాహ్నం సైకిళ్ళ ఊరేగింపు తీయబడింది.

ముఖ్యమంత్రి న్యాయవాది కాకుండా చేసిన పాము

హైదరాబాద్, డిసెం 1

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నేడిక్కడ లా ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ తాను న్యాయవాది కాకుండా ఒక పెద్ద పాము నిరోధించినదనీ, చివరకు రాజకీయ వేత్తనయినానని అన్నారు.

25 సంవత్సరాల క్రితంగాంధీజీ పిలుపునందుకొని చదువుకు స్వస్తిచెప్పి సత్యాగ్రహినయ్యానని, కాని ఆ తరువాత ఉద్యమం ఉపసంహరించబడినప్పుడు లా చదవాలను కొన్నానని ఆయన వివరించారు "ఈ ఆశయంతో లా పుస్తకాలు కొన్నాను. మొదటి రోజునే చదువుతుండగా పెద్ద పాము వచ్చింది. దానిపై చదివే పుస్తకాన్ని విసిరి, మరో గుమ్మం ద్వారా బయటపడినాను. అది శుభ శకునం కాదనుకొని ఆ పుస్తకాలను నా బావమరిది శ్రీ తరిమెల నాగిరెడ్డికి యిచ్చాను. అతడూ లానుపూర్తి చేయలేదు." అని ముఖ్యమంత్రి వివరించారు.

ఆంధ్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా ఉండిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ నాగిరెడ్డి ప్రస్తుతం లోక సభ సభ్యుడు. [పి-టి-ఐ-]

ప్రొఛాన్సలర్ పదవి ఎందుకో అర్థం కావడం లేదు

శాసన మండలిలో ఉస్మానియా బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ ఎం. వి. శాస్త్రి వివరణ

హైదరాబాద్, డిసెం 1

రాష్ట్రశాసనమండలి రెండవ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతవహించారు. శాసనసభ ఆమోదించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ బిల్లు పరిశీలనకు స్వీకరించబడింది.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు బిల్లును ప్రతిపాదిస్తూ సంయుక్త సెలక్టుకమిటీ, శాసనసభ చేసిన ముఖ్యమయిన మార్పుల్ని వివరించారు.

శ్రీ పి- శ్రీ రామమూర్తి (ఉపాధ్యాయ) వైస్-ఛాన్సలర్ ఎన్నిక జరగరాదన్నారు. ప్రొఛాన్సలర్ పదవి కూడదన్నారు.

శ్రీ ఎం. వి. శాస్త్రి [పట్టభద్ర-స్వ] యీ విద్యాసమస్యను రాజకీయ సమస్య చేయవలదని విద్యామంత్రికి విజ్ఞప్తిచేశారు. ప్రొఛాన్సలర్ పదవి అవసరమేమిటో తనకు బోధపడటంలేదన్నారు.

శ్రీ మామిడిపూడి ఆనందం [కాం] వైస్-ఛాన్సలర్ తన ఐదేండ్ల పదవీ కాలం పూర్తికాకుండా అళుకుడైతే అతనిని తొలగించడానికి బిల్లులో అవకాశముండాలన్నారు.

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య [రాయలసీమ పట్టభద్ర] వైస్-ఛాన్సలర్ నామినేషన్ పద్ధతినిసమర్థించారు- ఎన్నిక జరిగితేనే రాజకీయాలు ప్రవేశిస్తాయన్నారు. ఈ పదవి విషయమై పాలకపక్షం తమ యిష్టమైన వారినే నియమిస్తుందనే భయాలు అనవసరం ప్రస్తుత పాలకపక్షమే ఎల్లకాలం అధికారంలోఉండదు పరిస్థితి తలక్రిందులు కావచ్చు. ప్రజాస్వామ్యంలోఎప్పుడూ ఆ అవకాశం ఉంటుంది.

ఈ బిల్లుపై సాధారణచర్చ పూర్తికాకుండానే సభ రేపు ఉదయం 9 గంటలకు వాయిదా వేయబడింది.

అంతకుముందు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ గడువు పొడిగింపు బిల్లును ఎక్కువచర్చలేకుండానే సభ ఆమోదించినది. 1959 ఏప్రిల్ 8 వరకూగాని, ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్ట సవరణబిల్లు అమలులోకి వచ్చే వరకూగాని వైస్-ఛాన్సలర్ పదవిలో ఉంటారు.

రేపల్లె భారతసేవక సమాజ్ కన్వీనర్ శ్రీ బి. వెంకటరత్నం అరెస్టుపై శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రతిపాదించగోరిన వాయిదా తీర్మానాన్ని అంతకుముందు అధ్యక్షుడు నిరాకరించారు.

బిల్లులుతెలుగులోకూడా ప్రచురించబడక పోతే-

ఇకముందు ప్రతిపాదనకు అనుమతించనని స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, డిసెం 1

ఇకముందు ఏబిల్లుగాని తెలుగులో కూడా ప్రచురించబడకపోతే తాను అసెంబ్లీలో ప్రతిపాదించడానికిఅనుమతించలేనని ఈవేళ రాష్ట్ర శాసనసభలో స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రకటించారు.

నేడు స్థానిక స్వపరిపాలన మంత్రి ఒక బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరగా కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ బి. శంకరయ్య పాయింటాఫ్ ఆర్డర్ తెచ్చారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం బిల్లుతెలుగులో కూడా సభ్యులకు అందజేయబడాలి; కాని ఈబిల్లు మాత్రం ఇంగ్లీషులో ఉంది. ఈ పాయింటాఫ్ ఆర్డరుకు రూలింగ్ ఇస్తూ స్పీకర్ పైవిధముగా ప్రకటించారు.

ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి కృషిచేయాలని శ్రీఢేబర్

ప్రభుత్వం, రైతు, వ్యాపారి, వినియోగదారుని ఐక్యకృషితోనే అది సాధ్యమని వివరణ

ప్రభుత్వ వ్యాపారంవలన అనేకమందికి నిరుద్యోగం?

బొంబాయి, డిసెం 1

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్ నేడిక్కడ తిండిగింజల టోకువ్యాపారుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆహార సమస్య ఒక సవాలువంటిదనీ, భవిష్యత్తులో దేశం పురోగమించాలంటే ఆ సవాలును ఎదుర్కోవాలనీ అన్నారు. ప్రభుత్వం, రైతు వ్యాపారి, వినియోగదారుడు ఐక్యకృషితో ప్రస్తుత ఇబ్బందుల్ని తొలగించి వచ్చే కొద్దిసంవత్సరాలలో ఉత్పత్తిని రెట్టింపు చేయడానికి ప్రయత్నిస్తేనే ఈసమస్య పరిష్కరించబడుతుందన్నారు.

ప్లానింగ్‌లో వ్యవసాయాని కిప్పుడు అధికప్రాధాన్యం యివ్వబడుతున్నదన్నారు తిండిగింజల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలనే నిర్ణయం ప్రజల ప్రయోజనార్థం ఉద్దేశించబడిందన్నారు. వ్యాపారులు ప్రజలలో విశ్వాసాన్ని కల్గించాలనీ, తమ వద్ద ఎంత నిల్వఉన్నదీ, ధరలు ఎలా ఉన్నదీ తరచు ప్రకటిస్తూ ఉండాలనీ ఆయనన్నారు.

తిండిగింజల వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరించడంవలన వ్యాపారం లో నిమగ్నమయిన వేలాది వ్యాపారులకు పనిలేకుండాపోతుందనీ, యీ విషయంలో శ్రీ ఢేబర్ సహాయం చేయాలనీ వ్యాపారులసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ రతన్ సే కోరారు.

నూనెగింజల పరిశోధనా కృషి

డిసెంబర్ 13 నుండి జరిగే చండీఘర్ సభలలో చర్చ

హైదరాబాద్, డిసెం 1

భారతదేశంలోని నూనెగింజల పరిశోధనా కృషిలో నిమగ్నమయ్యే కార్యకర్తలు దేశంలోని నూనెగింజల సేద్యాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల్ని పరిశీలించే నిమిత్తం డిసెంబర్ 15 న చండీఘర్‌లో సమావేశమౌతారు.

డిసెంబర్ 18 న అక్కడే జరిగే భారత కేంద్ర నూనెగింజల కమిటీ 12 వ వార్షిక సమావేశానికి వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రారంభోత్సవం చేస్తారు. వ్యవసాయపరిశోధన భారతీయ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. రంధవా అధ్యక్షత వహిస్తారు. వివిధ ఉపసంఘాలు మార్కెటింగ్, నూనెగింజల ఉత్పత్తి మున్నగు అనేక సమస్యల్ని పరిశీలిస్తాయి.

కాశ్మీర్ హైకోర్టుకు ప్రత్యేకతలు

లేకుండా చేయడానికి ఆప్రభుత్వంతో చర్చిస్తానని పంత్

న్యూఢిల్లీ, డిసెం 1

రాజ్యసభ నేడు హైకోర్టు జడ్జీల [సర్వీసు పరిస్థితులు] సవరణ బిల్లుపై అసమగ్రంగా చర్చ జరిపింది. జమ్ము కాశ్మీర్ రాష్ట్ర హైకోర్టు, అందలి న్యాయమూర్తుల విషయం చర్చలో ప్రముఖపాత్ర వహించినది.

రాజ్యాంగం లోని 186 ఆర్టికిల్ క్రింద సుప్రీంకోర్టు ప్రత్యేక అధికారం జమ్ము, కాశ్మీర్‌కు కూడ విస్తరింపజేసే ప్రశ్నను తాను ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని హోంమంత్రి పంత్ అన్నారు. ఆ రాష్ట్ర హైకోర్టు యితర హైకోర్టులతో సమాన ప్రతిపత్తిలో ఉండేటట్లు తగుచర్యల్ని గైకొనవాలని డా॥ కుంజ్రు [స్వ] అన్నారు.

పాకిస్తాన్‌తో మళ్ళీ రక్షణ ఒప్పందం

టర్కీ, ఇరాన్‌లతో కూడా అమెరికా కుదుర్చుకొంటుందట

కరాచీ, డిసెంబర్ 1

వచ్చే నెలాఖరుకు పాకిస్తాన్ అమెరికాలమధ్య రక్షణ ఒప్పందం ఒకటి కుదరవచ్చునని తెలుస్తున్నది ఈ విషయమై చర్చలు జరుగుతున్నవట.

అమెరికా ఇరాన్, టర్కీలతో కూడా యిట్టి ఒప్పందాలకు చర్చలు జరుపుతున్నది. ఈ మూడుదేశాలూ బగ్దాద్ ప్యాక్టు సభ్య దేశాలు. ఈఒప్పందాలద్వారా యీదేశాల రక్షణ వ్యవస్థలు బలపడగలవు.

జోర్డాన్‌లో మార్షల్‌లా తొలగింపు

అమ్మాన్, డిసెం 1

జోర్డాన్ అంతటా మార్షల్‌లా తొలగించబడటంతో సైనిక న్యాయస్థానాలు, మిలటరీ గవర్నర్ పదవులు రద్దయినవి. రాజు హుసేన్ హత్యకు ప్రయత్నం జరిగినప్పుడు 1957 ఏప్రిల్ 25 న మార్షల్‌లా విధించ బడింది.

వి. బి. రాజు అపీల్‌పై జనవరిలో విచారణ ప్రారంభం

ట్రిబ్యూనల్ తీర్పు అమలును ఆపుతూ హైకోర్టు ఇచ్చిన స్టేఆర్డర్ స్థిరీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 1

హైదరాబాద్ నగరంలోని అసఫ్ నగర్ నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ప్లానింగ్ డెవలప్‌మెంటు మంత్రి శ్రీవి- బి-రాజు ఎన్నికచెల్లకుండా ఎలక్షన్ ట్రిబ్యూనల్ యిచ్చిన తీర్పు అమలును నిరోధిస్తూ ఇంతకు క్రితం హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్‌ను జస్టిస్ ఎమ్. ఎస్ అన్సారి ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రారెడ్డి గారలు స్థిరీకరించారు.

శ్రీ రాజు ప్రత్యేక అపీల్ విచారణ జనవరి తొలివారం నుండి ప్రారంభం కాగలదు. గతనెల 20వ తేదీన స్టే ఆర్డర్ తాత్కాలికంగాఇవ్వబడిన సంగతి గోలకొండపత్రికా పాఠకులు ఎరుగుదురు.

ఈ కేసులో రెస్పాండెంటు లందు ఒకరగు నందేమాతరం రామచంద్రరావు తరపు న్యాయవాది పి. పి-సారథి దాఖలు చేసిన కౌంటర్‌లో అప్పెలెంట్ తన అపీల్‌లో ట్రిబ్యూనల్ తీర్పు అమలు చేయుటలో తనకు కలుగు నష్టాలగూర్చి తగు కారణాలు చూపలేదన్నారు- కాని న్యాయమూర్తులు అపీల్‌లో చూపబడిన కారణాలు చాలినంతగా ఉన్నవని అభిప్రాయపడినారు.

మెట్రిక్ పద్ధతి కొలతలు, తూనికలు

గవర్నర్ ఆర్డినెన్సు స్థానే ప్రవేశపెట్టబడే బిల్లు

హైదరాబాద్, డిసెం 1

మెట్రిక్ పద్ధతి తూనికలు, కొలతలకు సంబంధించిన గవర్నర్ ఆర్డినెన్సు స్థానే ఒక బిల్లు ఆంధ్రప్రదేశ్ గజిట్‌లో నేడు ప్రకటించ బడింది.

భారత ప్రభుత్వ ప్రోత్సాహంపై దేశమంతా ఒకే విధమైన తూనికలు, కొలతలు ఉండడానికి మెట్రిక్ పద్ధతి ప్రవేశ పెట్టబడింది.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న తూనికలు, కొలతలకు సంబంధించిన చట్టాల్ని యీ బిల్లు రద్దుచేస్తున్నది.

నార్వే ప్రధాని భారత దేశ పర్యటన సమాప్తి

న్యూఢిల్లీ, డిసెం 1

నార్వే ప్రధాని గెర్హార్డ్ సస్ భారతదేశ పర్యటనను ముగించుకొని నేడు బయలుదేరి వెళ్ళిపోయారు

ఆయన ఆగ్రా వెళ్ళి తాజ్ మహల్‌ను కూడ చూశారు.

ప్రభుత్వశాఖల చే పేకమిటి సిఫారసుల పరిశీలన

వీనిని త్వరలోనే అమలుజరుప ఆకాంక్షిస్తున్నామని అసెంబ్లీలోముఖ్యమంత్రివివరణ

హైదరాబాద్, డిసెం 1

ప్రభుత్వపు వివిధశాఖలు పేకమిటీ రిపోర్టును పరిశీలిస్తున్నాయనీ తాము ఇందలి సిఫారసులు అమలుజరుపబడాలని అవి ఎట్టి మార్పులు లేకుండా ఆమోదింపబడాలని వాంఛిస్తున్నామనీ నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పేర్కొన్నారు.

పేకమిటీ రిపోర్టులోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిఉన్నది. అందలి సిఫారసుల అమలువరచినచో ప్రభుత్వముపై ఆర్థికంగా ఎంత భారం పడగలదో గమనించాలి గూడ.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రభుత్వం ఈ రిపోర్టుపై త్వరలో పరిశీలనను ముగించి తమ అభిప్రాయాల ఏర్పరచుకొని శాసనసభ ప్రస్తుత సమావేశములోనే చర్చకు పెట్టే అవకాశాన్ని ఇవ్వాలన్నారు.

తూర్పుగోదావరిజిల్లాలో గ్రామీణ ఆస్పత్రులు తగినసిబ్బందిలేకపనిచేయక పోతుండటాన్ని గూర్చి ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. యిట్టి ఆస్పత్రులు ఇరువది యేడింటి మంత్రిసానులు లేరు. గ్రామీణ ఆసుపత్రులందు పనిచేసే మంత్రిసానులకు రు. 40 ల వేతనంకాక ప్రసూతిదవాఖానాలలోని వారివలె రు. 65 ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగాఉన్నదాఅని ఒకరు ప్రశ్నించగా ఆ అంశాన్ని పేకమిటీ విచారించినదని అన్నారు.

మరోప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి మెట్ పల్లి ప్రజలు కోరినయింకా అక్కడి ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ నియమింపబడలేదన్న అంశం తామెరుగుదుమని అన్నారు. యోగ్యులయినవారు లేక ఇలా జరుగుతున్నదనీ, అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలు చాలా ఈ కారణాననే ఖాళీగా ఉన్నాయనీ, 140 మంది అభ్యర్థులను రిక్రూట్ చేయవలసిందిగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోరబడినదనీ, అభ్యర్థులు భర్తీకాగానే ఖాళీలన్నీ నింపబడగలవనీ వివరించారు.

బి. శ్రీరామమూర్తి [సోషలిస్టు] వేసినప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డిగారు ఆహార ధాన్యాల పంపిణీని కంట్రోలు చేసేందుకు మిల్లులకు, డీలర్లకు లైసెన్సుల జారీచేయుట ద్వారా సమర్థంగా యీ విధానాన్ని అమలుపరచుటకు తగు అధికారాలు రాష్ట్రప్రభుత్వానికిసంక్రమింపజేయవలసి ఉన్నాయని ఈసందర్భంగా కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవని సూచించారు.

1958 లో పి-యు.సి పరీక్షయందు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉత్తీర్ణుల శాతం 56.4, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో 47.4 శాతం, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో 28.68 శాతము.

విద్యామంత్రిని పి. అంథోనీ రెడ్డి వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పి.యు.సి. పరీక్షలో యింత తక్కువ శాతం ఉత్తీర్ణతకు కారణమేమని అడుగగా తాము ఈప్రశ్నకు సమాధానమివ్వలేమన్నారు.

ఫిల్ముల నిడివిని తగ్గించు కొనాలి

విదేశీమారకం యిబ్బందియే దిగుమతుల కోతకు కారణమని డా॥ కేస్కార్ వివరణ

విజయవాడ, డిసెం 1

కేంద్రసమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ బి. వి. కేస్కార్ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ ఫిల్ము ఎగ్జిబిటర్ల ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ ప్రస్తుతం విదేశీ మారకం కొరత తీవ్రంగా ఉన్నందున దిగుమతు లన్నిటిని తగ్గించవలసివచ్చిందనీ, ఫలితంగా అన్ని దిగుమతి వస్తువులూ తగ్గిపోయినవనీ అన్నారు.

విదేశీమారకం యిబ్బందిని గమనించి పరికరాలు, ముడి ఫిల్ము విషయమై కోతకు సిద్ధపడాలని ఆయన నిర్మాతలకు యితరులకువిజ్ఞప్తిచేశారు.

భవిష్యత్తులో ఫిల్ముల నిడివిని తగ్గించుకొని విదేశీ మారకపు పరిస్థితికి సహాయపడాలని ఆయన దక్షిణ భారత ఫిల్ము నిర్మాతలకు విజ్ఞప్తి చేశారు. వారి అభిప్రాయాల్ని గమనిస్తామనీ, దిగుమతి విధానంపై నిర్ణయాల్ని గైకొనేముందు వాటిని పరిగణనకు తీసుకొంటామనీ, ఆ విధంగా వారి యిబ్బందుల్ని చాల వరకూ తగ్గిస్తామనీ ఆయన హామీ యిచ్చారు.

ముంద్రాకు 14 రోజులు జైలు కస్టడీ

లక్నో, డిసెంబరు 1

పారిశ్రామికవేత్త హరిదాస్ ముంద్రాను నేడు లక్నో అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ మహారాజ్‌సింగ్ 14 రోజుల జైలుకస్టడీకి ఉత్తర్వువేశారు-

అనారోగ్య కారణాలను తెలుపుతూ ముంద్రా నేడు కోర్టుకు హాజరు కాలేదు-

ఫోర్జరీ, కుట్ర, మోసపు కేసులలో ముంద్రాపై విచారణజరుగుతుండటం పాఠకులకు విదితమే.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

ముకరంజాహిరోడ్-హైదరాబాద్.

స్టాల్స్‌కొరకు దరఖాస్తులు పంపుటకు ఆఖరుతేది 5-12-1958.

సంప్రదించండి: ఎగ్జిబిషన్ ఆఫీసు ఫోన్ నెం 4553.

మనదేశపు ఎగుమతుల పెంచాలి

పారిశ్రామికవేత్తలకు
లాల్ బహాదర్ శాస్త్రి విజ్ఞప్తి

కలకత్తా, డిసెం 1

మన విదేశీ మారకపు ఇబ్బందుల నివారణకై ఎగుమతుల పెంచాలని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి లాల్ బహాదర్ శాస్త్రి పారిశ్రామికవేత్తల అభ్యర్థించారు. భారతీయ నాన్ ఫెరస్ లోహముల ఉత్పత్తిదారుల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ శాస్త్రి మన దేశపు ఎగుమతి వాణిజ్యాన్ని ప్రోత్సహించుటకు ఇటీవల ప్రభుత్వం పలుచర్యల తీసుకొన్నదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాల వ్యాణిజ్యవర్గాలు వినియోగించుకొనాలని కోరారు.

భారత ప్రభుత్వం ఈమధ్య సోవియటు యూనియన్ పోలెండ్ జర్మనీ దేశాలతో ఒప్పందాల చేసుకొన్నది. వీనివల్ల మనకు కావలసిన అవసరమైన ముడిసరుకుల తెప్పించుకొనవచ్చునని అన్నారు శ్రీ శాస్త్రిగారు.

.....

దేశఐక్యతా పరిపోషణా బాధ్యత

యువతరం వారిపై కలదని
బొంబాయి ముఖ్యమంత్రి

నాగపూర్, డిసెంబర్ 1

దేశ ఐక్యతకు ముప్పన్నె పతాకం గౌరవం నిలబెట్టడానికి కాంగ్రెసు సేవాదళ వాలంటీర్లు పూనుకోవాలని బొంబాయి ముఖ్యమంత్రి వై బి. చ్వవన్ కోరారు-

64వ కాంగ్రెసు మహాసభలు జరుగగల అభయంకర్ నగర్ లో సేవాదళ వాలంటీర్ల ర్యాలీలో ప్రసంగిస్తూ వెనుకటితరం వారు కాంగ్రెసు పతాకం గౌరవానికై సర్వస్వాన్ని త్యాగంచేశారని ఈ పతాకచ్ఛాయలోనే దేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించి గమనార్హమయిన అభివృద్ధిని సాధించినదని. యిప్పుడు యువతరంపై దేశభవిష్యత్తు బాధ్యతలు కలవని అన్నారువీరు.

హైదరాబాదులో ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సభలు

జనవరి 7 నుండి ప్రారంభం

హైదరాబాద్, డిసెం 1

జనవరి 7వ తేదీన ఇక్కడ ఇండియన్ రోడ్స్ కాంగ్రెసు 23వ సభలకు రాష్ట్రగవర్నర్ భీమసేనసచార్ ప్రారంభోత్సవంచేస్తారు. ఆంధ్రప్రదేశ్ ఆహ్వానంపై ఇక్కడ జరుగనున్న ఈ సభలందు రోడ్లు మరియు బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన వందలాది ఇంజనీర్లు దేశపు వివిధ ప్రాంతాల నుండి పాల్గొనగలరు. ఈ సందర్భంగా ఒక ఇంజనీరింగ్ ఎగ్జిబిషన్ గూడా ఏర్పాటు చేయబడుతుంది.

---

14 వ సంయుక్త వారము

ఆర్ ఆర్. పిక్చర్సువారి

కార్తవీరాయనికథ

శ్రీకృష్ణ....రామస్సు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ.

అలంకార్

సికిందాబాద్.

రీగల్

హైదరాబాద్.

ఆటలు: 6-0, 9-30గం॥

లక్ష్మి వరంగల్.

తీరందాజ్ - కరీంనగర్.

నవాబ్ - ఖమ్మం.

తదుపరి మార్పు:-

మోహన్ - నిజామాబాద్

[కర్నాటకఫిల్మ్స్ విడుదల]

(Trupix)

8 వ వారము.

చంద్రా ఫిలిమ్స్

సోల్వాసాల్

(వయోజనులకు మాత్రమే)

తా॥ దేవానంద్, వహీదా రహమాన్, బిపిన్ గుప్తా, ప్రభుదయాల్.

అశోక్

హైదరాబాద్.

మనోహర్

సికిందాబాద్.

హేమలీలా పిక్చర్స్ విడుదల.

విళంబి సం॥ కార్తిక బహుళ
రా 8-19 ఆర్లో రా 10-41
బ 11-29 మొ: 1.5 వరకు
(శాలివాహన శకము: 11-9-1880)
1958 డిసెంబర్ 2 మంగళ వారము.

నా భాగ్యరాశి

భగవాన్ శంకరాచార్యులు మూడునికి పరమ భాగ్యములు మూడని వచించిరి: 1) మనుష్యత్వము 2) ముముక్షుత్వము 3) మహాపురుషుల సంశ్రయము. ఇందులో మొదటిది జన్మతః లభించినతదుపరి మానవ సేవను నాశక్తికొలది చేస్తూనేవున్నాను, మనుష్యత్వ ఫలం లభిస్తున్నది. ముక్తి సాధన ముముక్షుత్వ లక్షణం. అందులోనూ చిన్నతనం నుంచే ఆసక్తి కలిగింది. ఇక మహాపురుషుల ఆశ్రయం నాకు అత్యంతంగా లభించింది. అది నా అదృష్టం.

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 2

మంగళ వారము

జగదీశ చంద్రబోస్

భౌతిక విజ్ఞానము నందు ప్రథమ గణ్యులైన జగదీశ చంద్రబోసుగారు మన ప్రాచీన విజ్ఞానమునందు అపార గౌరవము కలిగియుండిరి, ఆయన తన ఆత్మ గౌరవమునకు అవంతయు భంగము కలుగుట యెన్నడు సహించలేదు. చిత్తశుద్ధి, సదాశయము, వైజ్ఞానికతృష్ణ ఆయనయందు మూర్తీభవించియుండినవి. భారత స్వాతంత్ర్యము పట్ల భారతజాతీయతపట్ల ఆయనకు గాఢమైన సానుభూతి యుండినది. ప్రాపంచిక సుఖముకొరకు, సమకాలికుల మెప్పుకొరకు ఆయన యెన్నడును ప్రాకులాడలేదు. ఇటువంటి ఉదాత్తమైన సద్గుణాలు కలిగిన విజ్ఞానమూర్తి స్వర్గీయ జగదీశ చంద్రబోసు మన యువతీయువకులకు విశేషించి, విద్యార్థి లోకమునకు ఉత్తమ మార్గదర్శకులు.

.....

ఓడిన చోటనే తిరిగి ఉపఎన్నికలో డా॥ లోహియాపోటీ

వారణాశి, డిసెంబరు 1

లోకసభకు చందోలి నియోజకవర్గంనుండి జరిగే ఉపఎన్నికలో సోషలిస్టు నాయకుడు డా॥ రామమనోహర లోహియా పోటీచేయ నున్నట్లు శ్రీ ప్రభునారాయణసింగ్ అను పార్టీ కార్యకర్త ఇక్కడ ప్రకటించారు.

ఈ నియోజకవర్గంనుండి ఎన్నికైన శ్రీ టి-ఎన్- సింగ్ (కాం) ప్లానింగ్ కమిషన్ సభ్యుడుగా నియమింపబడినందున యీ ఉపఎన్నిక అవసరమైంది.

గత ఎన్నికల్లో శ్రీ సింగ్ డా॥ లోహియాతో నేరుగా పోటీచేసి 36 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు.

తగిన మేధాసంపద గత శతాబ్దము నందలి మహనీయులలో గోచరించినది. అందుచేతనే రాజకీయరంగము, సాహిత్యము, విజ్ఞానము మొదలైన సకల రంగాలలో సమస్త ప్రపంచ ప్రఖ్యాతిని గాంచినశేషుషీసింధువులు ఆనాటి తరమున మనకు యెక్కువ సంఖ్యలో కనుపించుచున్నారు. వీరిలో స్వర్గీయ జగదీశ చంద్రబోసు నామము ప్రత్యేకముగా పేర్కొనదగి యున్నది.

ఈ చరాచర ప్రపంచము నందు సకల జంతుజాలమునకు వలెనే, సమస్త తరులతాదులకు గూడ చైతన్యము, ప్రాణము కలదని మొట్టమొదటిసారి సోపపత్తికముగా ప్రపంచమునకు నిరూపించిన గౌరవము స్వర్గీయ జగదీశ చంద్రబోసుకు దక్కుచున్నది. భౌతిక శాస్త్రమునందును, జీవ శాస్త్రము నందును, నిష్కృష్టమైన పాండిత్యమును. కూలంకషమైన ప్రజ్ఞను సాధించి, అనేక పరిశోధనలు గావించి, ఎన్నియో నూతన విషయాలను తెలియజేసి, తనయావజ్జీవితము విజ్ఞాన సాధనకు అంకితము గావించిన మహాపురుషుడు శ్రీ జగదీశ చంద్రబోసు. భౌతికశాస్త్రము, జీవశాస్త్రములందు ఆయన గావించిన పరిశోధనలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి. స్వయముగా 19,7 వ సంవత్సరమున ఒక పరిశోధనా సంస్థను స్థాపించి. తమ జీవితాంతము వరకు జగదీశ చంద్రబోసుగారు దానిని నిర్వహించియుండిరి. ఈసంస్థను యీనాడు సక్రమ పద్ధతులమీద సుస్థిరము గావించి. ఆయన జీవితాశయమైన వైజ్ఞానిక పరిశోధనకు ఉపయుక్తముగాను, శాశ్వతముగాను నిర్వహింప బడునట్లుగా రూపొందించ వలసిన ఆవశ్యకత గలదు.

ఈచోటనుండి ఉండడం విడనాడుకోవాలి

మనోల్లాసానికి పట్టణాలకన్న గ్రామాలే నయమని
డా॥ బి. వి. కేస్కార్

హైదరాబాద్, డిసెంబర్ 1

భారత ప్రభుత్వసమాచార ప్రసార శాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ నిన్న విజయవాడకు వెళ్తూ ఇక్కడ ఆగిన సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం రిక్రియేషన్ క్లబ్ తరపున స్వాగతం ఏర్పాటు చేయబడింది. క్లబ్ కార్యదర్శి శ్రీ టి. గోపీచంద్ నివేదిక సమర్పించారు రేడియో స్టేషనులో ఏర్పాటైన అల్పాహార విందు అనంతరం క్లబ్ సభ్యులు వికోద కార్యక్రమాలు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా డా॥ కేస్కార్ ప్రసంగిస్తూ విదేశస్థులెందరితోనో తాను పరిచయం కలిగిఉన్నాననీ వారిలో ఎప్పుడూ ఉత్సాహం తొణుకుతూ ఉంటుందనీ కాని భారత దేశములో చాలమంది ఈరుకోమంటూ ఉండడం అలవర్చుకున్నారేమో అనిపిస్తుందనీ యీ అలవాటును పోనాడుకోవాలనీ అన్నారు. భారత దేశంలో కూడా కేరళ, అస్సాం, మున్నగు ప్రాంతాలలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా కనిపిస్తారన్నారు. ఒకేరకంగా ఆలోచించడం ఒకే విషయాన్ని మనస్సులో పెట్టుకొని తిరగడంవల్ల యీ మనస్తత్వం ఏర్పడుతుందంటూ ఆయన మనలో రాజకీయవాదులెప్పుడూ ఎన్నికల్ని గురించి ఉద్యోగస్థులు ప్రమోషన్లూ, డిమోషన్లను గురించి. వ్యాపారస్తులు మార్కెటు రేట్లను గురించి తప్ప మరో అంశాన్ని ఆలోచించడానికిఅలవాటుపడకపోవడాన్ని ప్రస్తావించారు. మనస్సుకు ఉల్లాసము అవసరం. ఈ విషయంలో పట్టణాలకన్న గ్రామాలే నయమనిపిస్తాయి. మనోల్లాసంవల్ల ఉత్సాహం ఉద్భవిస్తుందంటూ డా॥ కేస్కార్ ఇతరులమనోల్లాసకల్పనమే వృత్తిగా పెట్టుకున్న రేడియో ఉద్యోగులు తాము కూడా ఉల్లాసంగాఉండేదుకుక్లబ్‌లుఏర్పాటు చేసుకోడం ఎంతైనా అవసరమనీ ప్రతి రేడియో స్టేషన్‌లోను రిక్రియేషన్ క్లబ్బుల ఏర్పాటునుగూర్చి తానుశ్రద్ధ వహిస్తున్నాననీ అన్నారు.

విలేఖరులతో ఆయన ముచ్చటిస్తూ యు. పి. ఐ. సంస్థ పూర్తిగా ఆక్రమ నిర్వహణవల్లచెడిపోయిందనీదానిలోని ఉద్యోగులపట్ల తనకు సంపూర్ణ సానుభూతి ఉన్నప్పటికీ ఆ సంస్థ వ్యవహారాల దృష్ట్యా తానే మీ చేయజాలకపోయాననీ అన్నారు. స్టేట్ బ్రేడింగ్ కార్పొరేషన్ చక్కగాపనిచేస్తున్నదనీ చిన్న పత్రికలకు సాయం చేయాలన్న తలంపుతోనే న్యూస్ ప్రింటు సప్లయి సౌకర్యాలు ప్రభుత్వం ఉద్దేశించిందనీ కూడా ఆయన ప్రస్తావించారు.

డా॥ కేస్కార్ తిరిగి రేపు హయిద్రాబాద్ వచ్చి విమానంలో ఢిల్లీ వెళుతారు. (మా. వి.)

ఇత్తెహాదుల్ అధ్యక్షుని డిటెనుషన్

విడుదల అభ్యర్థనలపై ప్రభుత్వం చర్య తీసుకొనడంలేదని
ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెంబర్ 1

1958 మార్చి 14 వ తేదీనుండి డిటెన్షన్‌లోగల ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులు అవ్వాని విడుదలకై ఉర్దూ పత్రికల్లోఎప్పుడప్పుడు కావించే అభ్యర్థనలపై ప్రభుత్వం ఎట్టి చర్యా తీసుకొనదలవడం లేదని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో బస్వ మాణయ్య (స్వతంత్ర) వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు

కాశిరెడ్డి [కమ్యూ] వేసిన మరో ప్రశ్నకు జవాబిస్తూ గత మార్చిలో నలుగురు ఇత్తెహాదుల్ వాయకులు అరెస్టు చేయబడి డిటెన్షన్‌లో ఉంచబడినారనిఅడ్వయిజరీ బోర్డు విరికేసుల పరిశీలించి ఇందు ఉద్దరని డిటెన్షన్‌లో ఉంచుటకు తగు కారణాలు కలవని భావించినదని మిగతవారు వదలివేయబడి డిటెన్షన్‌లో ఉంచబడిన మిగతా ఇద్దరిలో ఒకరు గత సెప్టెంబర్ 18 వ తేదీన విడుదల చేయబడగా ఇప్పుడు ఒక్క అవ్వాని మాత్రమే డిటెన్షన్‌లో ఉన్నాడని తెలిపారు ముఖ్యమంత్రి

గత పదేండ్లలో స్వంతానికి ఏదీకొనని నెహ్రూ

కలకత్తా, డిసెంబర్ 1

గడచిన పది సంవత్సరాలలో తాను స్వయంగా ఏదీ కొనలేదని ప్రధాని నెహ్రూ ఇక్కడ తెలిపారు. ఈ పదేళ్ళలో ఒకమారు మాత్రం ఖాదీ దుకాణాన్ని దర్శించారు.

ఇక్కడ ఖాదీ గ్రామోద్యోగ ఎంపోరియంలో ఏమైనా మీరు కొనదలుస్తున్నారా అని సేల్స్‌మన్ అడుగగా నెహ్రూపై విధంగా తెలియచేశారు.

వరదబాధితులకై 117 లక్షల ఖర్చు

రాష్ట్రంలో జరిగిన నష్టాలను గురించి రెవెన్యూ మంత్రి వివరణ: అసెంబ్లీలో డిసెంబరు 10న చర్చ

హైదరాబాద్, డిసెం 1

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో అధికవర్షాలవల్ల జరిగిన నష్టాలను గురించి ప్రభుత్వం తీసుకున్న, తీసుకోనున్న సహాయకార్యక్రమాలను గురించి ఈవేళ రాష్ట్ర శాసనసభలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు వివరణాత్మకమైన ప్రకటన చేశారు.

మంత్రి ప్రకటనపై డిసెంబరు 10వ తేదీని మూడుగంటల చర్చకు స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నిర్ణయించారు.

ఆగస్టు ఆఖరువారంలో అధికవర్షాలవల్ల గోదావరిలో పొంగిరాగా. ఆదిలాబాద్ జిల్లాలో ప్రవహిస్తున్న మూడు నదులు- దక్షిణ సరిహద్దులోని గోదావరి, అసిఫాబాద్- సిర్పూరు తాలూకాల్లో నుండి పారే పెద్దవాగు, ఆదిలాబాద్- సిర్పూరు- చిన్నూరు తాలూకాల నదిసరిహద్దుల్లోంచి పారే పెనుగంగ పొంగినందున కడెం డాంకు గండ్లు పడాయి. యీ వరదలవల్ల ఆదిలాబాద్ జిల్లాలో 141 గ్రామాలకు నష్టం వాటిల్లింది. గోదావరి వరదలవల్ల కరీంనగర్ జిల్లా మంథెన- జగిత్యాల తాలూకాలో 118 గ్రామాలకు, ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకాలోని 49 గ్రామాలకు దెబ్బ తగిలింది. పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం గ్రామానికి వరద తాకిడి ఉద్ధృతంగా తగిలింది; ఈ తాలూకాలో మరో పది గ్రామాలుకూడా దెబ్బతిన్నాయి కొవ్వూరు తాలూకాలో మద్దూరులంక, తణుకు తాలూకాలో సిద్ధాంతం, ఖండవల్లి గ్రామాలు, నర్సాపూర్ తాలూకాలో నడుపూడి నుండి లక్ష్మణేశ్వరంవరకుగల అనేక గ్రామాలు వరదలకు గురయ్యాయి- ఈ గ్రామాలలో 1.152 కోట్ల విలువగలపంట నాశనమైనట్లు అంచనా వేయబడింది. కాకినాడ తాలూకాలో గోరింగ బిలెడ్ ప్రాజెక్టుకు కొన్నిచోట్ల గండ్లుపడి నీలపల్లి, జార్జిపేట పోలెకుర్రి, మల్లవరం గ్రామాలు మునిగిపోయాయి.

భద్రాచలం తాలూకాలో 88 గుడిసెలుగల పోలిపాక అను గ్రామం యావత్తు కొట్టుకుపోయింది. ఈ తాలూకాలోని యితర గ్రామాల్లో 1768 ఇండ్లు కూలిపోయాయి. నాగూరు తాలూకాలో 7 ఇండ్లు కొట్టుకుపోయాయి, 40 కూలిపోయాయి, 268 చెడిపోయాయి. ఈరెండుతాలూకాల్లోను వరసగా 2740 ఎకరాలు, 20 6 ఎకరాల మీద పంట నాశనమయింది.

పెద్దాపురం, రాజమండ్రి డివిజన్‌లలోని 84 నీటివనరులు వరదలకు దెబ్బతిన్నాయి- ఇక్కడ 18వేల ఎకరాల మీదపంట చెడిపోయింది.

కృష్ణానదికూడా జులైలో పొంగినందున తెనాలి, గుంటూరు, రేపల్లె తాలూకాల్లోను మంగళగిరి సబ్ తాలూకాలోను చాలగ్రామాలకు నష్టం సంభవించింది.

అక్టోబరు 6 నుండి 8 వరకు కడప, కర్నూలు, నెల్లూరు చిత్తూరుజిల్లాలలో భారీవర్షాలు కురిసి కడపజిల్లాలో 108 గ్రామాలకు నష్టం కలిగింది. 7 మేజర్ నీటివనరులు రోడ్లు చెడిపోయాయి: 1576 ఇండ్లు, 9887 ఎకరాలమీదపంట చెడిపోయాయి-

సెప్టెంబరు-అక్టోబరు నెలలలో జరిగిన యీ నష్టాలకు పాత్రులైనవారికై ప్రభుత్వం రు- 611904లు సహాయకార్యక్రమాల క్రింద వెచ్చించింది మైనర్ నీటి వనరులను మరమ్మతు చేయించడం కోసం రు. 25 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. విశాఖపట్నం జిల్లాలోని చోడవరం, అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలందు శ్రీకాకుళం జిల్లాలోని పిఠాపురము. పాలకొండ బొబ్బిలి, టీపురుపల్లి, సాలూరు తాలూకాలందు భూమిశిస్తు బకాయిల వసూళ్ళు వాయిదా వేయబడినాయి.

ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీరు ఈ వరదల తాకిడిని తట్టుకోడానికి రెండుపథకాలు సూచించాని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు అసెంబ్లీలో ప్రకటించారు కంది ఆనకట్టవరదట్ట ప్రస్తుతం రెండు మైళ్ళ పొడవుఉంది. దాన్ని 2 07లక్షల ఖర్చుతో 10 వేల ఎకరాల పంటను పరిరక్షించేందుకు మరో 8 మైళ్ళకు పెంచాలి. నాగావళి నదిమైదానంలో వరదకట్టలను 14 లక్షల ఖర్చుతో నిర్మించాలి. ఈరెండు పథకాలూ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వరద బాధితులకు సహాయకార్యక్రమాలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ ఇందుకు117 లక్షలు అవసరమవుతాయనీ ఈడబ్బు అంచనా పెరుగవచ్చునని కూడా శ్రీ కళావెంకట్రావు అన్నారు- 75 లక్షలకుమించిన వరద బాధిత సహాయకార్యక్రమాల ఖర్చును గురించి కేంద్ర సహాయానికై పత్ర వ్యవహారం సాగుచున్నట్లు ఆయన చెప్పినారు.

రిటైరైన వెంటనే ప్రభుత్వోద్యోగి మరోఉద్యోగంలో చేరవచ్చునా ?

లోకసభలో గంటసేపు చర్చకు
స్పీకర్ అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ప్రభుత్వోద్యోగి ఎవరైనా రిటైరైన వెంటనే మరో ఉద్యోగంలో చేరవచ్చునా అన్న విషయంమీద లోకసభలో ఒక గంటసేపు చర్చకు స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ నేడు అంగీకరించారు.

రైల్వేబోర్డు మాజీఅధ్యక్షులొకరు తాను రిటైరైన రోజునే రైల్వేశాఖతో సంబంధాలున్న ఒక ప్రయివేటు వ్యవస్థలో ఉద్యోగానికి కుదిరిన సంఘటనపై యీ వేళ లోకసభలో పలువురు పక్షులు ఆక్షేపణ తెలిపిన పర్యవసానంగా స్పీకర్ యీ చర్చకు సమయం కేటాయించారు.

పింఛను కాకుండా ప్రావిడెంటు ఫండ్ మాత్రమే లభించే ఏ ఉద్యోగి అయినా వేరే ఉద్యోగంలో చేరవచ్చునని కాని యీ ప్రత్యేక కేసులో అధికారి ప్రభుత్వానుమతి పొందారనీ ఆయన చేరిన తరువాత ఆ వ్యవస్థకు కాంట్రాక్టు ఇవ్వడం పూర్తిగా పొడరు రేటును ఆధారపరుచుకొనే జరిగిందనీ రైల్వేలమంత్రి శ్రీ జగజీవన రాం చెప్పిన సమాధానం సభ్యులకు సంతృప్తి నివ్వలేదు దానిపై అమలంభ ప్రశ్నల గందరగోళం బయలుదేరింది. చివరకు స్పీకర్‌పై ప్రకటన చేశారు-

---

పెద్దిని జీడయ్య హత్యకేసు

కొన్ని వివరాలు

[స్వ. వి]

వరంగల్, డిసెం 1

ఈమధ్య కమ్యూనిస్టులచే హత్య చేయబడినట్లు చెప్పుకోబడుతున్న పెద్దిని జీడయ్య హత్యకు సంబంధించిన కొన్ని వివరాలు అధికారికంగా తెలుపబడినవి.

పెద్దిని జీడయ్య కమ్యూనిస్టుపోరాటకాలంలో కమ్యూనిస్టు దళానికి నాయకుడుగా వ్యవహరించాడట. ఆదేసమయంలో ఒకస్త్రీని చట్టవ్యతిరేకంగా తనవద్దకు తీసుకొని వచ్చినాడట కొన్ని దౌర్జన్యపు కేసులతో సంబంధం కలిగిన కారణంగా యికనిపై ప్రస్తుతం ఒకకేసు మానుకోట కోర్టులో విచారణలో ఉందట.

ఇదేకాక తన పెదతండ్రి కొడుకగు సీతారాములుకు యితనికి భూమి తగాదాకూడా ఉండిందని చెప్పబడుతున్నది.

ఈ పైకారణాలవల్ల నవంబర్ 10వతేదీరాత్రి సుమారు 12 గంటలకు పెద్దిని శీతారాములు [కీ॥ శే॥ పాలివాడు] నాయకత్వంలో దాదాపు పదముగ్గురు పెద్దిని జీడయ్య ఇంటిలో దూరి జీడయ్యను బలవంతంగా తీసుకొనివెళ్ళి చంపివేశారట యీ పదముగ్గురిలో కొంతమంది కమ్యూనిస్టు సానుభూతి పరులూ మరియు వ్యక్తిరేకతకలవారూ ఉన్నారట.

యింతవరకు మానుకోట పోలీసు వారిచే ఏడుగురు అరెస్టు చేయబడినారు. మిగతా వారు అరెస్టుచేయబడనున్నట్లు తెల్పబడుతూంది. విచారణ ఇంకా జరుగుతూనే యుంది.

ప్రతినెలా రైల్వేల్లో 2 వేలమంది రిటైరవుతుంటారు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

రిటైరవుతున్న రైల్వే ఉద్యోగులకు ప్రావిడెంటుఫండు, ఇతర మొత్తాలు పది దినాలలోగా చెల్లించి వేయాలని రైల్వే మంత్రిత్వశాఖ ఒక నిర్ణయం చేసిందని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ డిప్యూటీ మంత్రి పానవాల్ ఖాన్ అన్నారు.

ప్రతి నెలా రైల్వేల్లో 2 వేలమంది రిటైరవుతూ ఉంటారని ఆయన చెప్పారు.

ఇండియా పాకిస్తాన్లు ఏనాటికైనా సన్నిహితమౌతాయి

ఆచార్యభావే విశ్వాసం

రాజకోట, డిసెం 1

ఏనాటికైనా ఇండియా పాకిస్తాన్లు సన్నిహిత స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోగలుగుతాయన్న విశ్వాసంతనకింకా ఉన్నదని అంజార్ (కచ్ జిల్లా) లో ఒక బహిరంగ సమావేశమందు మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే అన్నారు

నేటి శాస్త్రీయ యుగంలో దేశాల సరిహద్దులు మాత్రమే ఆ దేశాలను విడదీయజాలవు ఉభయ దేశాలమధ్య సౌభ్రాతృత్వాన్ని సాధించేందుకు సరిహద్దు ప్రాంతమైన కచ్ ఎంతగానో కృషిచేయాలి అని ఆచార్య భావే అన్నారు.

దేవనూరు ప్రాజెక్టు

నివేదిక కేంద్ర జలవిద్యుత్తరీ మీషన్ పరిశీలనలో ఉందట

న్యూఢిల్లీ, డిసెం 1

ఆంధ్రప్రదేశ్‌లోని దేవనూరు జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రారంభిక పరిశీలనలు పూర్తి అయ్యాయనీ ప్రాథమిక నివేదికను కేంద్ర జలవిద్యుత్కమీషన్ పరిశీలిస్తున్నదనీ నేడు లోకసభలో ఇరిగేషన్ వ్యవహారాల మంత్రి శ్రీ లైసుఖ్‌లాల్ హాథీ తెలియజేశారు

శ్రీ టి. బి. విఠల్‌రావు ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వకంగా జవాబిస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం వివరణాత్మకమైన పరిశీలనలు పూర్తి అయిన తరువాతనే నిర్ణయించబడుతుందన్నారు.

.....

వ్యాపార నిర్వహణలో సంఘ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలి

కలకత్తాలో ప్రధాని నెహ్రూ
అభిభాషణ

కలకత్తా, డిసెంబర్ 1

తమలోగల ప్రతిభా వ్యుత్పత్తులు వెలికితెచ్చేందుకు దేశంలోని స్త్రీపురుషులంతా కృషిచేయాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

సాంఘిక సంక్షేమ వ్యాపార నిర్వహణ భారతీయ సంఘ నూతన భవనానికి శంకుస్థాపనను చేస్తూ ప్రతి పది ఇరువది మందిలో ఒక్కరయినా విశేష ప్రతిభ కలవారుండగలవ్వారు. అట్టివారే ప్రపంచంలో గొప్ప మార్పులు తేగలరన్నారు.

ఒక సాధారణ గుమాస్తాగా జీవితాన్ని ప్రారంభించిన రామానుజం ఎలా ఈ ఇరువదవ శతాబ్దపు ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడయినాడో వివరించారు ప్రధాని తగిన అవకాశాలు ఇవ్వబడిన ప్రతిఒక్కరూ బాగారాణించగలరని అభిప్రాయపడినారు సాంఘిక సంక్షేమం మరియు వ్యాపార నిర్వహణకు అవినాభావ సంబంధం కలదని వ్యాపార నిర్వహణలో సాంఘికసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

దేశ సౌభాగ్యానికి గాంధీ మార్గంలో కృషి చేయండి

శ్రీ యు. ఎన్. ఢేబర్ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబర్ 1

నాల్గు రోజుల పర్యటన నిమిత్తం నిన్న ఉదయం ఢిల్లీనుండి యిక్కడకు వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ దేశ సౌభాగ్యానికి గాంధీజీ చూపిన మార్గంలో కృషి చేయవలసిందిగా ఐ ఎన్. టి. యు. సి సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఆయన అన్నారు

మహిళా కాంగ్రెస్ దినోత్సవాలు

[సూ-వి-] కర్నూలు, డిసెం 1

అఖిల భారత కాంగ్రెసు [మహిళాశాఖ] ఆదేశానుసారం ఆదోనిలో మహిళా కాంగ్రెసు దినోత్సవాలు అతివైభవంగా జరిగినాయి. మొదటి రోజున జండాప్రతిష్ఠ శ్రీమతి పి. రామానుజమ్మనాయుడుగారు చేశారు శ్రీటి. తిమ్మయ్యశెట్టి [ఎం-ఎల్-ఏ]గారు ప్రారంభించారు. జిల్లా మహిళా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి వై వి. శేషమ్మగారు అధ్యక్షత వహించారు. ప్రతిరోజు ప్రభాత భేరీ, ఊరేగింపులు, ప్రతి ఇంటికెళ్ళి విరాళాలు వసూలు చేశారు కర్నూలు నుండి మహిళా కాంగ్రెసు సభ్యులు ప్రత్యేక అవధానంపై వెళ్ళారు ఆదోని మహిళా కాంగ్రెసు సభ్యులు శ్రీమతి డా॥ఎ పద్మావతిబాయి, శ్రీమతి ఇందిరమ్మ శ్రీమతి రాధాబాయి గార్లు ఏర్పాట్లు చేశారు. వినోద కార్యక్రమాలు: అంబర్ చరఖా పోటీలు యింకా ఇతర వైజ్ఞానిక ప్రదర్శనాలు చేశారు.

బ్యాలట్ పత్రంపై గుర్తుపెట్టే పద్ధతి

ఎలక్షన్ కమిషనరుతో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, నవం 30

బ్యాలటు పత్రంపై గుర్తుపెట్టే పద్ధతిని అఖిల భారత రాజకీయ పార్టీలు నాలుగూ అంటే భారత జాతీయ కాంగ్రెస్, భారత కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ, భారతీయ జన సంఘ్ ఆమోదించాయి.

ఎలక్షన్ కమిషనరు ఏర్పాటుచేసిన ఒక సమావేశానికి హాజరైన ఆ పార్టీల ప్రతినిధులు ఈ పద్ధతికి తమ ఆమోదం వెల్లడించారు. నిరక్షరాస్యులైన ఓటర్లుకూడా కష్టంలేకుండా ఓటు చేయగలిగేందుకు వీలుగా బ్యాలటు పత్రాన్ని వారు కొన్ని చిన్న సవరణలు చేశారు.

పోటీచేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు పెచ్చుపెరగకుండా నివారించేందుకు తీసుకోదగు చర్యలను గురించి కూడా వారు చర్చించారు ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు యీ విషయం తమకంతో ఆందోళన కలిగిస్తోందని వ్యక్తపరుస్తూ దానిని కూలంకషంగా పరిశీలించి ఎలక్షన్ కమిషనుకు ప్రత్యేకంగా సూచనలు చేసేందుకు తమ అంగీకారం తెలియజేశారు

ఎన్నికల జాబితాను సక్రమంగా తయారు చేసేందుకు తీసుకోదగు వివిధ చర్యలు కూడా చర్చకు వచ్చాయి. అన్ని రాష్ట్రాలలోనూ వివిధ దశలలో ఎన్నికల జాబితాలను తయారు చేసేందుకు ఒకే తేదీ నిర్ణయించాలన్నది ప్రధాన సూచన. క్లెయిములను, అభ్యంతరాలను తెలుపుకునేందుకు చట్టబద్ధంగా అనుమతించిన 8 వారాల గడువును పెంచాలన్నది మరొక ముఖ్యమైన సూచన.

ఎన్నికల ప్రచారానికి పాఠశాలల్లో చదువుకొనే బాలబాలికలను ఉపయోగించడం మంచిదికాదని రాజకీయ పక్షాల ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే శాసనం ద్వారా కాకుండా ఒక ఒప్పందం ద్వారా ఆ పద్ధతిని నివారించడం మంచిదని అభిప్రాయం వెల్లడించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో క్రింది వారున్నారు:-భారత జాతీయ కాంగ్రెసు తరపున శ్రీ కె-వి- మాధవన్ నాయర్, శ్రీ పాదిక్ లి, భారత కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ ఎ-కె- గోపాలన్, శ్రీ ఎం- బసవపున్నయ్య, ప్రజాసోషలిస్టు పార్టీ తరపున శ్రీ కె-కె- మీరన్, శ్రీ కాన్ రాజ్ మధోక్, అఖిల భారత జన సంఘ్ తరపున శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్.

పార్లమెంట్ ప్రశ్నోత్తరాలు :

సైకిళ్ల ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెం 1

సైకిళ్ళ

నేటి రాత్రి నేటి రాత్రి

ఇంపైన సంగీతము, హృదయవిదారకమైన ఘట్టములతో నిండి
శ్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.

దీపక్ & రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
మరియు
రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్.
ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్.
రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్‌నగర్ :
నవయుగ విడుదల.
(Trupix)

12 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రావారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకాదమ్,
రాధాకృష్ణన్, బాలనటుడు : అశ్విన్.

దర్శకుడు: మహేష్‌కౌశల్. సంగీతం: సి. రామ్‌చంద్ర

ప్యాలెస్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

అద్భుతమయిన 8 వ సంయుక్త వారము

సంగీతా వారి ఇంటి గుట్టు

తారాగణం:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి,
రాజసులోచన, పుష్పవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి,

దిల్‌షాద్ ప్యారడైజ్
హైదరాబాద్. సికిందరాబాద్.
మార్కండేయ- వరంగల్. హనుమాన్- రాయచూర్.
(Trupix) ప్రమియర్ విడుదల.

డిశంబర్ 8 తేది వరకు ప్రతి రోజు సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీ ఆటలు:

* అర్ధాంగి *

తా: సావిత్రి, నాగేశ్వరరావు.

కమల్ టాకీస్- హైదరాబాద్.

తగ్గింపు రేట్లపై.

108 వ సంయుక్త రోజు

కుటుంబములకు దివ్యమైన సందేశమునిచ్చు ఉత్తమకథావస్తువు

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు,
కుటుంబరావు, గిరిజ, ప్రభుల.

సాగర్ చిత్రా
హైదరాబాద్. సికిందరాబాద్.
(Cima) పూర్ణా రిలీజ్.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
బుధవారం, డిశంబర్ 3

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ బి వలె, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ [ఎ-భ] 1-00 హైదరాబాద్ బి వలె, 2-10 శాస్త్రీయ సంగీత్ [భ], 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 సారంగి: నిలయ విద్వాంసుడు, 3-00 హైదరాబాద్ బి వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 ఉర్దూలో కార్యక్రమము, 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 అదాన్ ప్రదాన్, 7-30 హైదరాబాద్ బి వలె 7-45 కిరాతరంగం(ఆంగ్లంలో), 7-55 విరామసంగీతం, 8-00 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-50 సుగమ్‌సంగీత్ (ఎ-భ) సంధ్యా ముఖర్జీ 9-00 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ-వా, 9-30 హైదరాబాద్ బి వలె, 10-00 మానిక్ వర్మ (ఎ-భ) తుమ్రీ కమాచ్, మిశ్రిపిలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 ఎమ్-ఎస్- బాలసుబ్రహ్మణ్యం, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00అం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

30.86మీ (9720 కిలోసై)
మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 రంగవల్లి, 1-30 సి భువనేశ్వరి 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-20 సి భువనేశ్వరి, 2-50 హైదరాబాద్ ఎ వలె, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండిరిలే), 3-30 విరామసంగీతము, 3-45ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)
సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మరీచికలా? అసంఖ్యాకుల పరిపాలన చర్చ [మద్రాసు నుండి రిలే], 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00రక్తస్పర్శ నాటిక [విజయవాడనుండిరిలే] 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00అం-వా, 9-15 లలిత్‌సంగీత్, 9-30 ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం, 10-00 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం [హైదరాబాద్ నుండి రిలే]. 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15హిం-వా, 8-45ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వాద్య సంగీతం [భ], 1-30 సంధ్యా ముఖర్జీ [భ] 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాలలకు, 3-30 దర్శముళ్ళ శేషగిరిరావు: వయొలిన్, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు [హైదరాబాద్ నుండి రిలే]. 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మద్రాసు నుండి రిలే, 7-45 ఫిల్మ్ సంగీతం [భ], 8-00రక్తస్పర్శ నాటిక రచన: విం జ మూరి శివరామరావు, 8-30 జాతీయకార్యక్రమం[ఢిల్లీనుండి రిలే], 8-50 ఎ-కె-సి- నటరాజన్: క్లారినెట్ [భ]. 9-00 అం-వా, 9-15 ఎ ఐ ఆర్ వాద్యబృందము: దీక్షితర్ స్వరజతులు, 9-30 ఎం.ఎల్ - వసంతకుమారి [ఎ-భ]. 10-00 దర్శముళ్ళ శేషగిరిరావు: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవ రెడ్డి డిసెంబరు 4వ తేదీన మధ్యాహ్నం విమానంలో మద్రాసు వెళుతారు. ఈ రోడు, గోవిచెట్టి పాలెయం ప్రాంతాలకు వెళ్తూ మధ్యలో వెల్లూరు సందర్శిస్తారు. తిరిగి వారు 7 వ తేదీ హైదరాబాదు వస్తారు.

ఆసియా, దూరప్రాచ్యాలలో చమురు గనుల అభివృద్ధి కృషి

డిసెంబర్ 8వ తేదీన గోష్ఠి

న్యూఢిల్లీ డిసెంబర్ 1

"ఆసియా, దూరప్రాచ్యాలలో చమురు గనుల అభివృద్ధి అన్న విషయంపై డిసెంబరు 8వ తేదీన యిక్కడ ఒక గోష్ఠి ప్రారంభమౌతుంది ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంస్థ ఆధ్వర్యాన జరిగే ఈ గోష్ఠి డిసెంబరు 16వ తేదీ వరకూ వుంటుంది.

ఈగోష్ఠిలో పాల్గొనడానికి ఈక్రింది దేశాలకు ఆహ్వానాలు పంపారు. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బర్మా, కంబోడియా, సింహళం, చైనా, ఫ్రాన్సు, భారతదేశం, ఇండోనీషియా, ఇరాన్, జపాన్, కొరియా, లావోస్, మలయా, నేపాల్, నెదర్లాండ్సు, న్యూజిలాండు, పాకిస్తాన్, ఫిలిప్పీన్సు, థాయ్‌లాండు, రష్యా, బ్రిటను అమెరికా, వియత్‌నాం.

ప్రతినిధులను పంప వలసినదిగా సహ సభ్యత్వంగల యీ క్రింది దేశాలను కోరారు హాంకాంగ్, బ్రూనై, ఉత్తర బోర్నియో, సారవాన్, సింగపూరు.

ఈ క్రింది ప్రత్యేక సంస్థలనుకూడా ఆహ్వానించారు. ప్రపంచ కార్మిక సంస్థ, ప్రపంచ విజ్ఞానసంస్థ, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ, అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్, అంతర్జాతీయ వాణిజ్య సంస్థ శాశ్వతాలిక కమీషన్, గాట్ సంస్థ

అంతర్జాతీయ వాణిజ్య మండలి, స్వతంత్ర కార్మిక సంస్థల అంతర్జాతీయ సమాఖ్య, యజమానుల అంతర్జాతీయ సంస్థ, ఇంటర్ పార్లమెంటరీ యూనియన్, కార్మిక సంస్థల ప్రపంచ సమాఖ్యలవంటి అనధికార సంస్థలనుకూడా ఆహ్వానించారు.

సరిహద్దు బ్లూచిస్తాన్ తదితర ఫఖ్తూన్ ప్రాంతాలు

నిష్పాక్షిక ప్లబిసైట్‌ను జరపాలని అభ్యర్థన

కొత్తఢిల్లీ, డిసెంబరు 1

అఖిలభారత ఫఖ్తూన్ జిర్గాయె హింద్ ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమై ఫ్రాంటియర్ బ్లూచిస్తాన్, పొలిటికల్ ఏజన్సీస్ ఆజాద్ ఖాదేల్ ప్రదేశములందు నిష్పాక్షిక ప్లబిసైట్‌ను జరిపి అవి ప్రత్యేక ఫఖ్తూన్ రాష్ట్రంగా ఏర్పడదలచేదీలేక పాకిస్తాన్‌లో సంలీనం కాదలచేదీ తేల్చాలని డిమాండు చేసినది.

విరిభాష సంస్కృతి, నాగరికత ఒకటని వీరు స్వయం నిర్ణయాధికారాన్ని కోరవచ్చునని ఒక తీర్మానం ద్వారా ఫఖ్తూనె జిర్గాయెహింద్ కోరినది.

మరోతీర్మానంలో అమెరికా, పాకిస్తాన్ సైనిక ఒప్పందం ఖండించబడినది ఆసియా, ఆఫ్రికా దేశాలన్నీ ఐక్యంగా సంఘటితకగా మెలగి తమ తమ స్వాతంత్ర్యాన్ని పరిపోషించుకోవాలని గూడా కోరబడినది.

.....

ద్వితీయ - తృతీయ ప్రణాళికల్లో ఇరిగేషను విద్యుత్పథకాలు

12 రాష్ట్రాలలో పరిశీలన కేంద్రాలు

న్యూఢిల్లీ, డిసెం 1

ద్వితీయ ప్రణాళికలో చేర్చిన ఇరిగేషను, విద్యుత్పథకాల పరిశీలనను త్వరితగతిని పూర్తి చేసేందుకూ భవిష్యత్ ప్రణాళికలకు అలాంటి పథకాలను మరికొన్ని రూపొందించేందుకు 12 రాష్ట్రాలు తమ ప్రాంతాలలో పరిశీలన విభాగాలను ఏర్పాటు చేసుకున్నాయి. తృతీయ ప్రణాళికలో చేర్చే నిమిత్తం సక్రమంగా పరిశీలన జరిపే పథకాలను రూపొందించేందుకు యీ విభాగాలు కృషి చేస్తాయి.

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహారు, బొంబాయి, కేరళ, మధ్య ప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఒరిస్సా పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రాష్ట్రాలలో పనిచేస్తున్నాయి.

జమ్ము - కాశ్మీరు రాష్ట్రంలోనూ, పశ్చిమ బెంగాలులోనూ, ఇలాంటి విభాగాలను ఏర్పరచాలన్న ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి మణిపూర్, త్రిపురా, ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థ ఇందుకు సంబంధించిన పరిశీలనలు జరుపుతుంది హిమాచల ప్రదేశ్‌లో కూడా యిలాంటి విభాగాన్ని యేర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఆలోచనలో వుంది.

ఢిల్లీప్రాంతంలో జలవిద్యుచ్ఛక్తి వనరులు లేనందునా వంజాబు నుంచే సేద్యపు నీరు సరఫరా కావలసిఉన్నందునా అక్కడ యీవిభాగాన్ని ఏర్పరచడం అవసరం లేదు.

అమెరికా జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్పు పోటీలో గెలుపొందిన అమెరికా కుమారి గిబ్సన్ అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నుండి బహుమతుల్ని పొందారు.

సంగీతము-సాహిత్యము

శ్రీ పుద్దా సుబ్రహ్మణ్యశాస్త్రి గారి ఉపన్యాసము

హైదరాబాదు, డిసెంబరు 1

30-11-58 న రెడ్డి గ్రంథాలయ హాలులో శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సంగీతము - సాహిత్యము అనుశీర్షికపై ఇలా ఉపన్యసించిరి:

సంగీతము (రాగగానము) నాదప్రధానమైంది. నాదప్రధానమయిన దనగాభావముండరనికాదు. సాహిత్యమునకు సంగీతమునకు అవినాభావసంబంధమున్నది నాదమునుండిఅక్షరము అక్షరమునుండి పదము. పదమునుండి వాక్యము, వాక్యమునుండి కావ్యము లుత్పన్నమైనవి.

గానయోగ్యమైన సాహిత్యము మూడువిధములు:

1] గద్యము - మాత్రాబద్ధమయినది.
2] పద్యము - ఛందోబద్ధమైనది.
3] పదము - తాలబద్ధమైంది.

ఈనాడు సంగీతమునఅర్థమే లేకుండపోయినది నాదప్రధానము కాన అర్థముతో పని లేదని కొందరు భావిస్తున్నారు. దీనివలన అర్థం దెబ్బతిని, నాదానికి, సంగీతానికి దెబ్బతగులుతుంది. ఈనాడు త్యాగరాజ కీర్తనలు, రామదాసు కీర్తనలు కొందరు సంగీతకారులు అర్థరహితంగా గానముచేయుచున్నారు. త్యాగరాజ కీర్తనలు, రామదాసు కీర్తనలు యెంత భావపూరితమైనవో, భక్తిపూరితములో తెలియనివారు చాలతక్కువ. స్వయంగా "స్వర" పరచుకొనే శక్తి ఈనాడు చాల మంది సంగీత కారులకు లోపించింది. స్వయంగా స్వరపరచుకొని పాడగలిగే సంగీతకారుని గానములో నాదము, భావము రెండూవుండగలవు.

మన శరీరమునుండి వెడలేనాదము (స్థూలనాదము) బ్రహ్మాండములోవుండే అనాహతములో కలుస్తుంది. ఈనాదములో మన మనసు లగ్నము చేసినచో మనము బ్రహ్మాండములో వుండే విషయాలన్నీ గ్రహించడానికవకాశముంటుంది. ప్రతివారికిని సంగీత జ్ఞానమవసరము. సంగీతముమానవునిశోకనికరము, దయాభావములకలుగజేస్తుంది వైజ్ఞానికంగా మనము అభివృద్ధికానిదే మనదేశము బాగుపడడానికి అవకాశముండదు.

...—

ఆదిలాబాదు బోట్ ఔటర్స్‌లందు పంటకు నష్టం

తక్కావీ అప్పుల వసూళ్ళను ఆపాలని ప్రభుత్వానికి అభ్యర్థన

ఆదిలాబాద్, డిసెంబర్ 1

ఆదిలాబాద్ బోట్ ఉట్నూర్ తాలూకాలందు అధిక వర్షాలవల్ల పంటలు చెడిపోయి రైతులకు చాలా నష్టం కలిగినది కావున వీరినుండి తకావీ అప్పులు వసూలు చేయరాదని ప్రభుత్వాన్ని ఆదిలాబాద్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి జె నారాయణ కోరాడు ప్రతి పంటకు ఎదో తెగులు తాకి అది చెడిపోయిన దట.

.....

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటర్స్

హైదరాబాద్, డిసెంబర్ 1

లోగడ ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ ఎగువ సభ సభ్యులు మున్నగు పుస్తకాలను ప్రచురించిన శ్రీ ఎన్. సత్యనారాయణరావు (గుంటూరు - 2) మన రాష్ట్రంలోని శాసన కర్తల్ని గూర్చి తెలుసుకోవాలనే తెలుగురాని వారి సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటర్స్ అనే పేరుతో రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సభ్యులు, లోక సభ, రాజ్యసభలలోని రాష్ట్రప్రతినిధుల గూర్చిన ఎక్కువ వివరాలు, అందరిఫొటోలుయితరసమాచారంతో 1959 జనవరి 26 తేదీకి ప్రచురిస్తున్నట్లు తెలియజేస్తున్నారు ఈ విషయంలో వివరాలన్నీ సకాలానికి అందజేసి సహకరించవలసిందిగా ఆయన సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

యునైటెడ్ నేషన్స్ విద్యా, విజ్ఞాన, సంస్కృతి సమితి

భౌగోళికంగా ఉద్యోగాల పంపిణీకి ప్యారిస్ సమావేశంలో భారతీయ తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

యునైటెడ్ నేషన్ విద్యా,విజ్ఞాన, సంస్కృతి సమితి కార్యదర్శి కాలయంలో భౌగోళికంగా ఉద్యోగాలను పంపిణీ చేయాలన్న భారతీయ తీర్మానాన్ని స్విట్జర్లాండు, క్యూబా దేశాలు ప్రతిపాదించిన రెండు చిన్న సవరణలతో ప్యారిస్‌లో గత వారం జరిగిన యునైటెడ్ నేషన్ విద్యా, విజ్ఞాన, సంస్కృతి సమితి పాలక సంస్థ సమావేశంలో పెద్ద మెజారిటీతో ఆమోదించారు. ఈ తీర్మానాన్ని భారతదేశంతోబాటు మరో అయిదు దేశాలు అంటే యుగోస్లేవియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, ఇండోనీసియా, సింహళం, అఫ్ఘానిస్తాన్ దేశాల ప్రతినిధి వర్గాలు సంయుక్తంగా ప్రతిపాదించారు.

ఈ తీర్మానం ముఖ్య విశేషాలివి:- 1. చిన్న దేశాలకు, ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలకు మరింత యెక్కువగాఉద్యోగాలను సాధించడం 2. భారతదేశానికీ, అలాంటి యితర దేశాలకూ అనుకూలంగా లేని ప్రస్తుత భౌగోళిక పంపిణీ పద్ధతిని సవరించడం. 3. పశ్చిమ ఐరోపా దేశాలకు గల మితిమీరిన ప్రాతినిధ్యాన్ని తగించడం.

పశ్చిమ ఐరోపాకు చాలా యెక్కువగా ఉద్యోగాలు దక్కుతున్నాయనీ, ఆసియా, ఆఫ్రికా దేశాలలో చాలా వాటికి ఉద్యోగాల పంపిణీలో ప్రాతినిధ్యం తక్కువగా వుందనీ, కొన్నింటికి అసలు లేనేలేదనీ, యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ యునైటెడ్ కింగ్‌డమ్‌లోని భారత డిప్యూటీ హైకమీషనరు శ్రీ అజీమ్ హుసేన్ అన్నారు 15 ఆసియా, ఆఫ్రికా దేశాలకు అసలు ప్రాతినిధ్యమే లేదని ఉదాహరణగా పేర్కొన్నారు.

ఈ విరుద్ధ పరిస్థితిని సరిచేస్తారని ఆశిస్తూ శ్రీ హుసేన్ భౌగోళిక ప్రాతినిధ్యం నిష్పత్తి గతంలోకన్న యింకాయెక్కువగా వ్యాప్తిచెందడం. ముఖ్యం. గత అయిదేళ్ళలోనూ, అది 22 దేశాలనుంచి 28 దేశాలకు పెచ్చిందనీ, ఇది ఆనందించదగిన విషయమేననీ వచ్చే అయిదేళ్ళలోనూ యీ సంస్థ ఉద్యోగాలలో ప్రాతినిధ్యంగల దేశాల సంఖ్య యిప్పటికంటే రెట్టింపు కాగలదని అనుకుంటున్నామన్నారు.

ఇండో - ఇరాక్ ఒప్పందం

న్యూఢిల్లీ, నవం 30

త్వరలో ఇండియా - ఇరాక్‌ల మధ్య వ్యాపార ఒప్పందం జరుగగలదని ఇక్కడ తెలియవచ్చింది.

చిత్రకవితా ప్రసంగం

హైదరాబాద్, డిసెం 1

గత శుక్రవారంరాత్రి 8 గంటల నుండి 11 గంటలవరకు స్థానిక స్వపరిపాలనా మాత్యులగు గౌ॥ శ్రీ డి-సంజీవయ్యగారి అధ్యక్షతన అసెంబ్లీ సభ్యుల తరపున బి ప్లాకు స్త్రీల క్లబ్బులో గద్వాల మాజీ ఆస్థాన కవియును పల్నాడుతాలూకా బోడిలవీడు వాస్తవ్యులును అగు కవిసింహ శ్రీ పోకూరి కాళీపతి అవధానుల వారు చిత్రకవితా ప్రసంగం జేసిరి. శ్రీ టి. రాఘులు ఎం. ఎల్. ఏ. గారు సదస్యులకు కవిగారి పరిచయమును మంత్రిగారు ప్రారంభోపన్యాసము చేసిన మీదట కవిగారు మొదట గద్వాల రాజపండిత సభలో తన ప్రవేశ విషయములను సభ్యులకచ్చెర్వుగలుగునట్లుగా విశదీకరించి తాను రచియించిన సారంగధరీయంబను త్ర్యర్థి కావ్యము నుండియును నిరోష్ఠ్య నిర్దయకుద్ధాంధ హరిశ్చంద్ర కథనుండియును ఏకాక్షరి నిర్వాక్షిక అచలజిహ్వాక, పాదభ్రమక పద్యభ్రమక, సోష్ట్యాది చిత్రవిచిత్రములగు పద్యములను చదివి తాత్పర్యమును విశదీకరించిసభాసదులను మహానంద పరవశులను గావించిరి. సభికులు పలుమారులు కరతాళధ్వనులతో తమ ఆనందమును వెలిబుచ్చిరి. తదుపరి కవిగారు తనకు పట్టుగొమ్మై పోషింపుచుండిన గద్వాల సంస్థానమునకూడా అన్ని సంస్థానములతో పాటు నేటి ప్రభుత్వము స్వాధీనపరచుకున్నది గాన త్ర్యర్థి కావ్యాదిగా 41 గ్రంథములు రచియించి భాషాసేవ జేసిన వృద్ధుడగు నన్ను పోషించు బాధ్యత నేటి ప్రభుత్వముపై నున్నదనియును యిందువిషయమై శాసన సభ్యులును మంత్రిగారును ఆలోచింపవలయుననియును ప్రసంగించిరి. పిమ్మట శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఎ. గారు లేచి కవిగారి ప్రతిభా విశేషాలనెంతయో కొనియాడుచూ అపారముగా ఆంధ్ర భాషా సేవజేసిన యీ మహాకవిని సెంవారి వేతనమిచ్చి ఆయుశ్శేషమును పోషించుటకు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమునకు సిఫారసు చేయవలయునని తమ ప్రసంగంలో మంత్రిగారికి విశదీకరించి కవిగారిని తాముచితరీతిని సత్కరించుమని తమకృతజ్ఞతను తెల్పుచూ వందన సమర్పణముతో సభముగించిరి.

హరిజనులకు 6వేల ఇండ్ల నిర్మాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

షెడ్యూల్డు కులాలవారికి 1957-5[illegible] లో వివిధ రాష్ట్రాలలోనూ 3,000ఇ[illegible] నిర్మించారు.

ఇందులో 2,500 ఇళ్ళను రాష్ట్ర ప్రభుత్వాలు, మిగిలినవి కేంద్ర ప్రభుత్వం నిర్మించాయి. మొత్తం వ్యయాన్ని భారతప్రభుత్వమే భరించింది. [illegible] గృహాల నిర్మాణం జరిగిన రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, బీహారు, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబ్, పశ్చిమ బెంగాల్. ఇవిగాక ఢిల్లీలో 188 ఇళ్లు హిమాచల ప్రదేశ్‌లో 105 ఇళ్లు నిర్మించబడ్డాయి.

కేంద్ర దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి పద్మావతి అల్వా లోకసభలో శ్రీ దర్శన్‌సింగ్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంగా పైవివరాలు తెలిపజేశారు.

తవుడునుంచి చమురు తయారు

ఆల్కహాలు సహాయంతో తవుడు నుంచి నూనెను తయారు చేయడానికి ఒకపరిటన్నుల ఫ్యాక్టరీని మైసూరులో నెలకొల్పాలన్న ప్రతిపాదనను భారత వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధన సంస్థ పరిశీలిస్తున్నదని కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్, లోకసభలో శ్రీ పదం దేవ్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

నీరు ఇంకని మట్టిపూత

కేంద్ర రోడ్ల పరిశోధన సంస్థ పరిశోధనలు జరిపి నీరు ఇంకని మట్టిపూతకు బిట్యుమన్ ద్రవాన్ని వుపయోగించాలని సిఫార్సు చేసిందనీ, గ్రామాలలో ఇళ్ళగోడలకు దీనిని వుపయోగిస్తే వర్షపునీరు యింకకుండా వుంటుందని శ్రీ హుమాయూన్ కబీర్ శ్రీమతి ఇలాపాల్ చౌదరి ప్రశ్నకు సమాధానం చెప్పారు.

...—

తూప్రాన్ తదితర గ్రామాలలో సంఘ విద్రోహులు

ముఖ్యమంత్రి హోంమంత్రులకు మెమొరాండం

హైదరాబాద్, డిసెం 1

తూప్రాన్, రామాయంపేట, పోనాల్, బంధారం, కాళ్ళోర్ పల్లి, తిర్మలాపూర్ ప్రజలమధ్య గల విరోధాలను కొందరు సంఘ విద్రోహులు తమ స్వార్థప్రయోజనాలకు ఉపయోగించుకొనుచుండటంవల్ల ఆ గ్రామములందు శాంతిభద్రతలకు ప్రమాదము ఏర్పడుచున్నదని ముఖ్యమంత్రి హోంమంత్రులకుఒక మెమొరాండాన్ని శ్రీయుతులు వెంకట నరసింహారెడ్డి ఎమ్. ఎల్. సి. పి. వి. రాజేశ్వరరావు, ఎం. ఎల్. ఎ; నరసింహారెడ్డి ఎం ఎల్. ఎ. వెంకటేశ్వరరావుఎం ఎల్.ఎ లు అందచేశారు.

ఈ గ్రామాలలో వీరు తమ చర్యలు కొనసాగించడానికి విరాళాల గూండాయిజం పోగుచేస్తున్నారట.

నేటిరాత్రి నేటిరాత్రి

జలసుహా వారి

రాజనందిని

తా॥ అంజలి, ఎన్ టి. రామారావు, రేలంగి, గుమ్మడి, గిరిజ.

కమల్ హైదరాబాదు

నేడు: 6-0, 9-30 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

మినర్వా పిక్చర్స్

సారంగధర

తా॥ భానుమతి, ఎస్. టి రామారావు, ఎస్ వి రంగారావు, రేలంగి.

రహత్ మహల్ హైదరాబాదు

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్స్ పిక్చర్ విడుదల

డిశంబర్ 5 శుక్రవారము నుండి అద్భుతమైన విడుదల.

సాహసోపేతమైన ఉత్తమ చారిత్రాత్మక చిత్రము

ముల్కీరాష్ట్ర భక్తి సమర్పించు

'రాజ సింహాసన్'

నటబృందము: అమిత, మహిపాల్, చంద్రశేఖర్, కామెడి, సుందర్, రామ్ కుమార్, శ్రీధరి (సాధనజ్యోతి)

నిర్మాత: జగత్‌కుమార్. దర్శకత్వం: కుందన్‌కుమార్.

సంగీతం: చిత్రగుప్త.

కమల్ & లిబర్టి ? ? ?
హైదరాబాద్. సికింద్రాబాద్.
(Cima) అమర్ పిక్చర్స్ విడుదల.

నేటి మార్కెట్ ధరలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, డిసెంబర్ 1

120 రేట్లు. వల్లా ఒక్కంటికి	
కొడ్డుబియ్యం	51-0-0 58-0-0
సెంబర్లు	54-0-0 60-0-0
పొంబర్లు	65-0-0 70-0-0
మూకలు	32-0-0 41-0-0
వరంగల్ సాగు	65-8-0 78-0-0
కందులు పెద్దవి	70-0-0 78-0-0
కందులు చిన్నవి	64-0-0 68-0-0
మినుములు	48-9-0 52-0-0
పెసగలు	60-0-0 61-0-0
తెల్లం	35-0-0 43-0-0
పెసర్లుకొ.	63-0-0 68-0-0
తెల్లశొన్నలు	41-0-0 48-0-0
పచ్చశొన్నలు	84-0-0 85-0-0
మిరపకాయలు	80-0-0 100-0-0
పసుపు	60-0-0 62-0-0
పుల్లిగడ్డ కొ.	14-0-0 26-4-0
వింతవండు కొ.	63-0-0 80.0-0
తెల్లనువ్వులు	100-0-0 110-0-0
తోధన్ శక్కర (సం. 1 కి)	106-0-0
పెద్దకందిపప్పు	94-0-0 95-0-0
చిన్నకందిపప్పు	88-0-0 90-0-0
పెసగపప్పు	78-0-0
పెసరపప్పు	85-0-0 90-0-0
మినుపపప్పు	70-0-0 71-0-0
లంకపిండి	74-0-0
యెర్రనువ్వులు	92-0-0 93-0-0
యెర్రబొబ్బర్లు	49-0-0 53-0-0
ఇలాతికాయ చిన్నది	53-0-0 58-12-0
12 రేట్ల మణుగు	
అల్లం	4-0-0 6.0-0
యెల్లిగడ్డ	12-8-0 14-8-0
పల్కునూనె	15-12-0
ఆలుగడ్డలు	6-12-0-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును

—

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్ ఫోన్. నెం- 4890

హైదరాబాదు.	డిసెంబర్ 1
బంగారం	111-8-0
ఆర్నోక్ ఫీపులు	112-0-0
సవరసు	72-0-0
వెండి తు 100	186-0-0
చిల్లర తు 1 కి	1-14-8

గాజుల వాడకం పెరిగిందా, తగ్గిందా?

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల ఛలోక్తులు

హైదరాబాదు, డిసెం 1

మహబూబ్‌నగరం జిల్లాలోని గాజుల పరిశ్రమను గురించి శ్రీ ఏగూరు చిన్నప్ప అడిగిన ప్రశ్న నేడు శాసనసభలో వేడుకను కలిగించే ప్రశ్నోత్తరాలు, స్త్రీ సత్యురాలి నిరసనకు దారితీసింది.

శ్రీ ఎస్-కె-వి- కృష్ణారావు గాజులు తొడుక్కొంటున్న వారి సంఖ్య ఎక్కువయిందా, తగ్గిందా అని ప్రశ్నించారు.

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు స్త్రీ మంత్రిణి ఉంటే ఆమెయే ఆ ప్రశ్నకు సమాధానం చెప్పగలదన్నారు.

శ్రీ కృష్ణారావు: అలా ఉంటే బాగానే ఉండేది. కాని ఆ స్థానంలో మీరున్నారు. కాల విచారిస్తున్నాను.

శ్రీ భగవంతరావు: విచారించవలసిన అవసరంలేదు.

మరో సభ్యుడు: గాజుల వాడకం తగ్గిందా, పెరిగిందా అనేదిప్పటి ప్రశ్న. దానికి మంత్రి సమాధానం చెప్పలేరా?

రాజా సాగి సూర్యనారాయణరాజు: స్త్రీలు రెండు చేతులకూ సమ సంఖ్యలోనే గాజులు వేసుకొంటారా? ఏమైనా లేడా ఉంటుందా?

శ్రీ సుందరయ్య: స్త్రీ మంత్రి ఉంటేనే గాజుల వాడకం పెరిగిందా లేదా అనే ప్రశ్నకు జవాబిస్తుందని మంత్రి అనడం సరిగాలేదు.

ముఖ్యమంత్రి: పురుషులు ఎక్కువగా చనిపోతుంటే స్త్రీల గాజుల వాడకం తగ్గుతుందని నా పక్కనున్న వారెవరో అంటున్నారు. కాని యీ సమస్య నలాచూడకూడదు. స్త్రీ మంత్రి ఉంటేనే యీ ప్రశ్నకు సమాధానం చెబుతుందనడంసరికాదు. పెద్ద పరిశ్రమలకు సంబంధించిన ప్రశ్న అయితే నేను చెప్పేవాడిని.

శ్రీమతి శాంతాబాయి శాల్పుల్లికర్: ఏదో విధంగా స్త్రీలను గురికించి యిలా అనడానికి ప్రయత్నం జరుగుతున్నది. లేకపోతే యీగాజులు, యివన్నీ ప్రశ్నలు ఎందుకండి.

స్పీకర్: ఇది పార్లమెంటరీ వ్యతిరేక మేమీ కాదు. హాస్యానికి అలా అడిగారు.



పీపుల్స్ కార్మికమంత్రి శ్రీ వినోదానంద ఝా ప్రారంభోత్సవంచేసిన బ్రహ్మాండమైన టిస్కో బాస్ కొలిమి. ఫోటో

గ్రామ వార్తలు

పాఠశాల కుటీర నిర్మాణానికి ఆటంకాలు

నర్సంపేట, డిసెంబరు 1

నర్సంపేట మండల కాంగ్రెసు సభ్యుడు ఒకరు మాకిలా వాస్తున్నారు.

"మా దన్నపేట, నర్సంపేటకు 8 మైళ్ళ దూరములోగల గ్రామము సుమారు 8 సంవత్సరములనుంచి యిక్కడ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాల నడుస్తున్నది. కాని యింత వరకూ పాఠశాలకు ప్రత్యేకమైన వసతి నిర్మింపబడలేదు

గ్రామమధ్యలో ప్రభుత్వ గ్రామకంఠము ఉన్నందున గ్రామస్థులంతా కలిసి ఇక్కడ పాఠశాలకుగాను ఒక కుటీరం సొంతఖర్చులతో నిర్మించారు. గ్రామ మాలీపటేల్ యీ నిర్మాణ కృషి చూసి సహించలేక పజలు కట్టిన యీ యింటిని తన పశువుల కొట్టంగా మార్చారు. పాఠశాల అందులో పెట్టటానికు లేదని భూమి తన ఖజ్జావుందనీ ఆయన అన్నారు. గ్రామస్థులు ఇక్కడ కుటీరం వేసేవరకూ యీ భూమిమీద ఇల్లుగాని గుడిసెగానిలేదు. ఈభూమికి ఆనుకొని ఉన్న సుమారు పదిగుంటల సొంత భూమిలో స్వంత ఇల్లు మాలీ పటేలుకు ఉంది. ఈ భూమి మక్కజొన్న తదితర వ్యవసాయపనికి ఉపయోగించుకున్నారు. కుటుంబయుక్తంగా ఆయన నర్సంపేటలోనే ఉంటున్నారు. ఇందు మూలంగా వీరి సొంత యిల్లు క్రమంగా శిథిలమై పోతున్నది. ఇప్పుడు పాఠశాల నిర్మించుకొన్న భూమిని దురాక్రమణోద్దేశంతో తన స్వాధీనంలోనిదని ఆయన వాదిస్తున్నట్లు తహసీలుదారు దృష్టికి తేబడింది. అప్పుడు ఆయన తన సొంత భూమినుంచి గ్రామం వెలుపల భూమి యిస్తానన్నారు. పాఠశాల కట్టిస్తానన్నారు. తహసీల్‌దారుముందు ఆయన యీ వాగ్దానాలుచేసి 4 సంవత్సరాలు కావచ్చినదికాని యింత వరకు పాఠశాల కుటీర నిర్మాణం ప్రారంభమే కాలేదు. ఫలితంగా వచ్చిన పంతులు నిలువనీడలేక అవస్థ పడుతున్నారు. పిల్లలు కూర్చోటానికి చోటులేక అవస్థ పడుతున్నారు. ఒకరి ఇంట్లో కొన్నాళ్ళు మరొకరి ఇంట్లో కొన్నాళ్ళు తరగతులు నడుస్తున్నాయి."

—...

కాళిదాసజయంత్యుత్సవము

నిజామాబాద్, నవంబర్ 30

ఇందూరు (నిజామాబాద) భారతీయ విజ్ఞాన సమితి, (హైదరాబాద) కేంద్ర సంస్కృత విద్యాసమితులఆధ్వర్యాన నిజామాబాదునగరమునబ్రహ్మపురిలోని పెద్ద రామ మందిరములో నెలకొలుపబడిన శ్రీ రఘువాధ సంస్కృత పాఠశాలలో కాళిదాస జయంత్యుత్సవం 28 వ తేదీనాడు సాహిత్య విద్యాప్రవీణ శ్రీ దోర్బల విశ్వనాథ శర్మ అధ్యక్షతన జరిగింది. "కాళిదాసుని దేశకాలములను వివరిస్తూ శ్రీ పముద్రాల శ్రీనివాసాచార్యులు కాళిదాసు - ఉజ్జయినీ నివాసియని నిక్కమైన కథ ప్రథమ శతాబ్దపు మహాకవియనీ పేర్కొన్నారు. "తేనెవలుకు" (సారస్వత మాసపత్రిక) సంపాదకులు శ్రీ టి. నరసింహం మేఘసందేశంలో కాళిదాసు చూపిన ఉత్తమ శృంగారమును, నాటిసాంఘిక పరిస్థితులను వివరించారు.

అద్వైత వేదాంత శిరోమణి శ్రీ విశ్వనాథశాస్త్రిగారు తమఉపన్యాసములో "రఘువంశ కవి"కి లభించిన కాళీదేవి కృపా విశేషాలను వక్కాణించారు-

తర్కవ్యాయ వేదాంత చూడామణి శ్రీ కృష్ణాచార్యులు వరభేడ్‌కర్ "కాళిదాసుని కుమారసంభవకావ్యపు ప్రశస్తిని గూర్చి సంస్కృత హిందీ భాషల్లో ఉపన్యసించారు- శ్రీ ఫణిభట్ల వెంకటప్పయ్య" కాళిదాసుని రచనలలో భారతీయసంస్కృతి"యను విషయముపై ప్రసంగిస్తూ దివిపునిగోసేవ, రఘుమహారాజు అతిథి సత్కారము మున్నగు అంశాలను తెలిపారు-

అధ్యక్షులు శ్రీ దోర్బల విశ్వనాథ శర్మ కాళిదాసుని అభిజ్ఞాన శకుంతల నాటకమునందలి కథా చమత్కృతుల వివరించారు- శ్రీ టి- బి- కృష్ణమాచార్యుల కృతజ్ఞతాభివందనములతో ఉత్సవము ముగిసినది-

పత్తినుండి ఉన్నిఉత్పత్తి

తాష్కెంట్, డిసెం 1

ఉజ్బెక్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు వృక్ష రసాయనికశాస్త్ర విద్యా సంస్థ పత్తినుండి ఉన్నిని ఉత్పత్తి చేసినట్లు ఆ సంస్థ అధిపతి హామ్దుయ్ ఉస్మానోవ్ పరిషత్తు విజ్ఞానశాస్త్ర సమావేశంలో ప్రకటించాడు.

పత్తిలో సైక్లైల్ రసాయనిక పదార్థంతో ఇది సాధింపబడినదని వివరిస్తూ తాష్కెంట్ జవుళి మిల్లులకు యీ ఉన్నిని సరఫరా చేయడానికి పెద్దపెట్టున దీనిని ఉత్పత్తి గావించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పత్తిపైన వివిధ రసాయనిక పదార్థాలను ప్రయోగించి కొత్తరకం పత్తి తయారు చేయబడుచున్నదనీ, అటువంటి పత్తి నుండి ఉత్తమ రకానికి చెందిన గుడ్డలు నేయబడుతున్నాయనీ గూడా ఉస్మానోవ్ తెలియజేశారు. ఈ కొత్తరకం పత్తితో చేయబడిన గుడ్డలను చాలా కాలంవరకు భూమిలో పాతిఉంచినా అవి చెక్కు చెదరలేదు. అధికమైన వేడికిగూడా ఇలాంటిగుడ్డ తట్టుకొనగలదనీ, దీనికి చేసిన రంగులు చెరిపోవనీ పరిశోధనలవల్ల వెల్లడయింది.

.....

ఇండియాలో ప్రజాస్వామ్య పరిపోషణ బాధ్యత

కాంగ్రెస్ వాదులపైగలదని కేంద్ర హోంమంత్రి

కొత్తఢిల్లీ, డిసెం 1

భారత దేశంలో ప్రజాస్వామ్య రక్షణ బాధ్యత కాంగ్రెసువాదులపై గలదని ప్రాచ్యదేశాలలో ఒక్క ఇండియాలోనే ప్రజాస్వామ్యం ఆదర్శయుతంగా పరిపోషింపబడుచున్నదని కేంద్ర హోంమంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్ పేర్కొన్నారు.

మండల కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల మూడురోజుల క్యాంప్ కార్యక్రమాన్ని ముగిస్తూ సోషలిస్టువ్యవస్థా నిర్మాణానికి కాంగ్రెసు వాగ్దానం చేసినదని దేశంనుండి దారిద్ర్యం అజ్ఞానం అసమానత్వం ఆకలి నిర్మూలింపబడాలని అప్పుడే మనం ఈ ఆదర్శాన్ని చేరుకొనగలమని శ్రీ పంత్ అన్నారు. మండల కాంగ్రెసు కమిటీలు తమ తమ ప్రాంతాలలో నిరుద్యోగమును నిర్మూలించాలని కోరారు.

.....

స్త్రీ విద్యపట్ల అధిక ఆసక్తిని చూపాలి

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఉద్బోధ

బొంబాయి, డిసెంబర్ 1

దేశంలో మహిళలను, బాలికలను శీఘ్రగతిన విద్యావతులుగా చేయాల్సినఅవసరాన్ని శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నొక్కి వక్కాణించారు.

ఆర్యన్ విద్యాసంఘబాలికలఉన్నత పాఠశాల రజతోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ స్త్రీ విద్యా సందర్భంగా మన దేశంలో పూర్తిశ్రద్ధ పట్టుదలతో కృషి జరుగడం లేదని అభిప్రాయ పడినారు వీరు. ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో బాలికల విద్యకు తగు ప్రోత్సాహాన్ని ఇస్తున్నదని ఆర్యన్ విద్యా సంఘాలలాంటివి ఈ రంగంలో ఇతోధిక కృషి చేయాలని అన్నారు.

పేకమిటీ సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయం

ఈనెల 7 వరకు వెల్లడి చేయాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెం 1

నాన్‌గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నగరశాఖ నిన్న ప్రకాశం హాలులో సమావేశమై పేకమిటీ సిఫారసులపై ప్రభుత్వం తన నిర్ణయాలు ఈ నెల 7వ తేదీవరకు ప్రకటించాలని 1956 నవంబర్ మొదటి తేదినుండి వీనిని అమలులోనికి తేవాలనికోరినది- ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఎన్-జి-ఓ-ల సంఘ అధ్యక్షులు జి- రామచందర్ రావు అధ్యక్షత వహించారు- ఇంటిఅద్దె అలవెన్సును పెంచాలని గూడా ఈ సమావేశంలో కోరబడినది.

—....

అట్లాస్ ఖండాంతర బాలిస్టిక్ మిసైల్ ప్రయోగం

మొదటిసారి విజయవంతమైనదట

కేప్‌కానవరల్, డిసెంబర్ 1

మొన్న అమెరికా సైనికశాఖకేప్ కానవరల్ నుండి పూర్తిప్రయాణ దూరాన్ని అందుకోగలిగిన ఖండాంతర అట్లాస్ బాలిస్టిక్ మిసైల్‌ను మొట్టమొదటిసారిగా విజయవంతంగా విడుదల చేసింది. ఈ మిసైల్ 6325 మైళ్లు పూర్తిగా ప్రయాణం చేసింది. దీని బరువు 100 టన్నులుంది.

—-

రాయలసీమలో బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్

శ్రీ కేస్కార్‌కు మెమోరాండం

హైదరాబాద్, డిసెం 1

రాయలసీమలో ఒక రేడియో ప్రసార కేంద్రాన్ని నెలకొల్పాలని కోరుతూ శ్రీఎస్-వాగన్న, శ్రీశె-బినరసన్న నిన్న ఒక మెమోరాండాన్ని కేంద్రసమాచార ప్రసారమంత్రి శ్రీ కేస్కార్‌కు అందజేశారు. ఆయన యీ విషయంలో తాను శతవిధాల ప్రయత్నించగలనని వారితో పేర్కొన్నారు.

—....

ఆంధ్రాబ్యాంక్ అకౌంటెంట్ హత్యకేసు

మద్రాసు, డిసెం 1

ఆంధ్రబ్యాంక్ స్థానిక అకౌంటెంటు ఎమ్-ఎస్- సూర్యనారాయణ హత్య సందర్భంగా అనుమానింపబడుచున్న జోగిందర్ మరియు జయకుమార్‌ల ఆచూకీ తెల్పినవారికి రు. వెయ్యి బహుమానాన్ని ఇచ్చుటకుమద్రాసుపోలీసు శాఖవారు నిర్ణయించారు.

—-

విద్యాసాంఘికసంక్షేమశాఖా మాత్యులు శ్రీ యస్. బి. పి పట్టాభి రామారావు డిసెంబరు 8 వ తేదీరాత్రి రైలులో తాడేపల్లిగూడెం వెళుతూ అక్కడినుండి తణుకు సందర్శిస్తారు. కొవ్వూరు, వాత్లేరుకూడా పర్యటించి డిసెంబరు 6 వ తేదిన ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవాలకు హాజరవుతారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యాన జరిగే సాంస్కృతికోత్సవాలలో పాల్గొంటారు. తిరిగి వారు డిసెంబరు 9 వ తేదీ ఉదయం హైదరాబాదు వస్తారు.

—....

ముచ్చుకుందనగర్ దళితజాతిసంఘం

హైదరాబాద్, డిసెం 1

ముచ్చుకుందనగర్ బస్తీ దళితజాతి సంఘం నిన్న సాయంత్రం శ్రీ ఎ. మైసయ్య అధ్యక్షుడుగా నెలకొల్పబడింది. శ్రీ జి. బాలరాజ్ ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎం. మంకయ్య కార్యదర్శిగా, శ్రీ నాగేశ్వర్ సహాయ కార్యదర్శిగా, శ్రీ ఎస్. మంకయ్య కోశాధ్యక్షుడుగా ఎన్నుకోబడిరి. నిన్నటి సమావేశానికి శ్రీ కె.ఆర్. కృష్ణస్వామి అధ్యక్షత వహించిరి.

కవినటుడు శ్రీ నంబూరి శ్రీనివాసరావు, ఎం.ఎల్.ఏ.

రేపే "అలల" కృతి సమర్పణోత్సవం

హైదరాబాద్, డిసెం 1

శ్రీ నంబూరి శ్రీనివాసరావు, ఎం.ఎల్.ఏ. (తాడేపల్లిగూడెం) రచించిన "అలలు" [ఖండ కావ్యము] డిసెంబర్ 8వ తేదీ సాయింత్రం 6-15 గంటలకు గాంధీ భవనంలోని ప్రకాశం హాలులో జరిగే సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డికి అంకితమివ్వబడుతుంది. అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహిస్తారు.

కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, శాసన సభా స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు, శ్రీ పెద్దింటి రామస్వామి, [ఎం.ఎల్.ఏ.], శ్రీ పాలా వెంకట సుబ్బయ్య, [ఎం.ఎల్.ఏ] ఆశీస్సులిస్తారు.

ఆ తరువాత రాత్రి 7-15 గంటలకు శ్రీ నంబూరి శ్రీనివాసరావు రచించిన "డైవశాక" [నాటిక] ప్రదర్శించబడుతుంది. శ్రీనివాసరావుగారు యీనాటకంలో నాయక పాత్రను, డైరెక్షన్‌ను కూడ నిర్వహిస్తారు. సంగీతం శ్రీమాణిక్యాల రావు. కుమారి వాణి, శ్రీమతిపరిపూర్ణ శ్రీ కె. వీర్రాజు, జి వీర్రాజు, టి. శ్రీనివాసరావు, పి. సుందరరావు, డా॥ఎం. ఏ. ఖాన్ నటిస్తారు.

శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీజి. సుబ్బరాజు, రుద్రరాజు రామలింగరాజు, మంతెన వెంకటరాజు, మరుపిళ్ళ చిట్టి, శ్రీమతి పి. వాణి రమణారావు శ్రీమతి జే. రాజమణీదేవి ప్రభృతప్రముఖులతో కూడిన అహ్వానసంఘం యీకృతి సమర్పణోత్సవంతోపాల్గొన మనిసాహితీపరులను ఆహ్వానిస్తున్నది.

.....

గోవధ నిషేధంకన్న ధాన్యాల ధరల సమస్య ముఖ్యం

శ్రీ కె.ఎల్. మహేంద్ర అభిప్రాయం

హైదరాబాద్, డిసెం 1

నిన్న ఘాజీపురా ప్రాంతములో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఆహార ధాన్యాల ధరలను గురించి ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కె.ఎల్. మహేంద్ర గోహత్యా నిరోధాన్ని కోరుతూ ప్రకటనలు చేసే వారంతా ధాన్యాలధరలపట్ల మౌనం వహించారన్నారు. మహ్మద్ యూసఫ్ అధ్యక్షత వహించారు.

ఆహారధాన్యాల ధరలను అదుపులోనికి తెచ్చేందుకు ప్రభుత్వం యేమీ మాట్లాడడం లేదనీ, లాభాలు దోచే వారినిఅదుపుజేయనిచో ప్రభుత్వంచూస్తున్నట్టుగా ఉందనీ ప్రజలంతా ఒక్కుమ్మడిగా లేచి ఉద్యమంజరుపాలనీ శ్రీ మహేంద్ర కోరారు.

సర్వజాతీయ ధార్మిక సేవా సమితి

అధ్యక్షుడు శ్రీ ఆచార్య వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 1

సర్వజాతీయ ధార్మిక సేవాసమితి (ఆంధ్రప్రదేశ్) అధ్యక్షుడు శ్రీఎ. ఎం కె. ఆచార్య నేటిసాయింత్రము ఓరియంట్ హోటల్‌లో విలేఖరులతో ముచ్చటిస్తూ సంవత్సరం క్రితం నెలకొల్పబడిన తమ సంస్థ మానవ హృదయాలను తమ ఆశయాలవైపు మళ్ళించడానికి కృషిచేస్తూ వచ్చిందన్నారు. వివిధ విశ్వాసాలు, నమ్మకాలూ గల వారిమధ్య సోదర భావాన్ని కల్గిస్తున్నదన్నారు.

న్యాయవాది శ్రీ ఎస్. శ్రీనివాస రంగాచార్యులు కార్యదర్శిగా శ్రీ కె. ఎన్. సింగ్ సంయుక్త కార్యదర్శిగా, శ్రీ అంతయ్య (ఎం.ఎల్.ఏ) ప్రభృతులు సభ్యులుగానున్న యీసమితికి చాలా మంది సానుభూతిపరులు ఏర్పడినారని ఆయనన్నారు.

అఖిలభారత సంస్థగా సమితిగా రూపొందించడానికి తాము సంకల్పించామని శ్రీఆచార్య అన్నారు. ధర్మాదాయ తదితర ఆదాయాలు నిజాయితీ లేనివారి హస్తగతం కాకుండా ఉండడానికి తాముకృషిచేస్తున్నామన్నారు. ఈవిషయమై ప్రభుత్వానికి తాము యింతవరకూ ఎన్నిసార్లు నివేదించినా ఫలితమేమీ కలగలేదన్నారు. ఇటీవలగా సెక్యూలరిస్టుల మనుగొనేవారి చేతిలో వివిధ విశ్వాసాలు, నమ్మకాలకు హానికల్గినదని ఆయన ఆరోపించారు.

ఈసమావేశానికి హాజరయిన శ్రీనంబూరి శ్రీనివాసరావు, [ఎం.ఎల్.ఏ.], నిజాయితీతో నిస్వార్థంగా కృషి చేస్తే సమితికి తమలోటి వారందరి సహకారమూ లభించగలదన్నారు.

—

కృష్ణాబరాజ్ పథకం

కాలువలవిస్తరణకు కేంద్రంనుండి 5 లక్షల గ్రాంటు

హైదరాబాద్, డిసెం 1

కృష్ణాబరాజ్ పథకం క్రింద కాలువల విస్తరణకుగాను రాష్ట్రప్రభుత్వానికి కేంద్రంనుండిరు. 5 లక్షలుగ్రాంటుగా లభించినట్లు నేడు అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో ఇరిగేషన్‌మంత్రి శ్రీ కె.వి. నరసింగరావు శ్రీరామమూర్తిప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు

తిండిగింజలపై అమ్మకంపన్ను

రద్దుచేసే సంకల్పంలేదని శ్రీకళా వివరణ

హైదరాబాద్, డిసెంబరు 1

రెవిన్యూమంత్రి శ్రీ కళావెంకటరావు నేటి సాయింత్రం శాసనమండలిలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తిండిగింజలపై అమ్మకంపన్నును రద్దుచేసే ప్రతిపాదన ప్రభుత్వం ముందు లేదన్నారు.

ఆర్థికమంత్రి తరపున ఆప్రశ్నకుజవాబిస్తూ యీరకంగా రాష్ట్రానికి వచ్చే కోటిన్నర రూపాయిల్ని వదులుకోలేమన్నారు. అమ్మకంపన్ను రద్దయితే తిండిగింజల ధరలు తగ్గుతాయనే అభిప్రాయంతో అయన ఏకీభవించలేదు.

గ్రామవైద్య పథకం

గ్రామవైద్య పథకంపై శ్రీ డి.వి. సుబ్బశాస్త్రి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి జవాబుచెబుతూ ఏలూరులో గ్రామ వైద్యుల శిక్షణ కేంద్రం పనిచేస్తున్నదన్నారు.

శిక్షణ అనంతరం వారిని గ్రామీణ డిస్పెన్సరీలలో నియమిస్తున్నారన్నారు.

ఆంధ్రలో ఆయుర్వేదబోర్డు ఉన్నందున యీ పథకం పనిచేస్తున్నదనీ తెలంగాణాలో బోర్డు ఏదీలేదనీ, ఒక కమిటీ మాత్రమే పనిచేస్తున్నదని ఆయనన్నారు. యునానీ వైద్యుల ప్రశ్నను పరిశీలించినప్పుడుయీ రెంటినీ విలీనంచేసే ప్రతిపాదనఉన్నదన్నారు.

తెనాలి మునిసిపాలిటీని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ గాక ప్రభుత్వమే రద్దుచేసిందని శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ సంజీవయ్య జవాబు చెప్పారు.

—

ఆంధ్ర ప్రదేశ్‌నుండి ఊక ఎగుమతి

వచ్చే మార్చిలోగా 2 వేల టన్నులు

బొంబాయి, డిసెం 1

ఆంధ్రప్రదేశ్ రేవులనుండి వచ్చే నెల మార్చివరకూ వివిధ ప్రదేశాలకు 2000 టన్నుల ధాన్యం ఊకను ఎగుమతి చేయాలని ఎగుమతులజాయింట్ చీఫ్ కంట్రోలర్ వరిమితిని నిర్ణయించారు.

అమ్ముటకు సిద్ధము: నేడే కొనండి.

ఆంధ్రప్రదేశ్ డైరి 1959

1	లాయర్స్	రూ. 5-00	5. లెం రూ. 1-00
2.	ప్రిమియర్	రూ. 2-25	6. స్మాల్ రూ. 0-75
3.	మీడియం	రూ. 1-40	7. లిటిల్ రూ. 0-65
4.	ప్యాకెట్	రూ. 1-20	8. ఎంగేజుమెంటుప్యాడు రూ. 1-12

15 రోజులు జనవరి 1960 వి కూడ చేర్చబడినవి.

అన్ని పుస్తకషాపులలో స్టేషనరీ డిపోలలో దొరుకును.

శ్రీరామా బుక్ డిపో
సికింద్రాబాదు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
టెండర్ నోటీస్

దిగువ చూపబడిన పనుల నిర్వహించుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్, డ్రైనేజి డివిజన్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లక్‌డికాపూల్, హైదరాబాద్ వారుకిస్టర్డుకంట్రాక్టర్లనుండి సీల్డుటెండర్లు కోరుచున్నారు. టెండర్లు 15-12-1958 సాయంత్రం 3-00 గం॥ వరకు అందజేయవలెను. టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గం. పై కార్యాలయములో తెరువబడును.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	డిపాజిట్ పైకము	కంట్రాక్టు తరగతి
1.	మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టు నెం 15 వద్ద ఎమ్. హెచ్, నెం 28 నుండి ఎమ్. హెచ్. నెం. 42 వరకు "ఇ" మెయిన్ విస్తరించుట.	1,79,669/-	8,984/-	"ఎ"
2.	డిస్ట్రిక్టు నెం. 18 లో అంజర్ పేట వద్ద బాట్‌ఫాల్‌సీవర్ ఎమ్. హెచ్. 5 ఎ. జంక్షన్ నుండి ఎమ్ హెచ్. 18 వరకు మెయిన్‌సీవర్ నెం. ఒ ఎఫ్/5 ఎ లేయింగ్.	88,000/-	4,400/-	"ఎ&బి"
3.	డిస్ట్రిక్టు నెం 15, చిక్కడపల్లి వద్దగల నెం. ఎస్/87 మెయిన్ సీవర్ లేయింగ్.	91,584/-	4,578/-	ఎ&బి

కోరబడిన డిపాజిట్ పైకములో 2½ శాతము తెల్లించి చలాన్ రసీదు టెండరువెంట జతపరచవలెను మరియు గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుపై సంతకముచేయు సమయమున పైన చూపబడిన శాతము మొత్తము చెల్లించి చలాన్‌రసీదు చూపవలెను.

ఇతర వివరములు దిగువ కార్యాలయమునుండి పనిచేయు వేళలలో పొందవచ్చును

(మహమ్మద్ ఉస్మాన్)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డ్రైనేజి డివిజన్, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్.

విలువగల వివిధ రకముల వస్తువుల తప్పక దర్శించండి,
మూసాబిల్డింగ్ ఆబిడ్‌రోడ్ నందు
1958 డిసెంబర్ 7 వ తేదీ ఆదివారము
బ్రహ్మాండమైన వేలంజరుపబడును
హైదరాబాదు నవాబులచే సంపాదించబడిన అత్యుత్తమ వస్తువులుకూడా వేలంలో గలవు.

పూర్వపువైనా పాలరాతి విగ్రహములు, కంచు విగ్రములు, ఇంగ్లీష్ క్రాకరి, అందమైన డిన్నర్ సెట్లు, 75, 12 మరియు 6. వ్యక్తులకు పనికివచ్చు టీ మరియు కాఫీ సెట్లు, ఇంగ్లీష్‌కింగ్స్ పాటర్స్ కట్లరీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్, పర్షియన్, ఇంగ్లీషు తివాచీలు, చాందలరీలు, పెయింటింగులు, ఎలక్ట్రిక్ కేబుల్స్ మరియు పెడస్ట్రియల్ ఫ్యాన్స్, అలమరాలు, డ్రాయర్లు చూడముచ్చటగొల్పు వివిధ రకముల అలంకరణ వస్తువులు మరియు భోజన, నివాస, కార్యాలయములకు పనికివచ్చు కొయ్య మరియు స్టీల్ ఫర్నిచర్.
వస్తువుల డిసెంబర్ 5, 6 తేదీలలో తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్సు,
ఆక్షనీర్స్
క్రాంతి మూసాబిల్డింగ్,
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్. ఫోన్: 4849.

వేల విక్రయ ప్రకటన

సమస్త జనులకు, కంట్రాక్టర్లకు తెలియజేయునది ఏమనగా 25-7-1355 ఫ. నాటి 28 నెం. జరీదాలో ప్రకటనచేసిన నియమావళి ప్రకారము ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ డివిజన్ అటవీశాఖలోని కలప, చిల్లర ఫలసాయము వగైరా ఇతర అటవీ సంపదల సాంవత్సరిక వేలం విక్రయములు 1958 డిసెంబరు 8, 9 వ తేదీలలో మధ్యాహ్నము 1 గంటల నుండి నిర్మల్ డివిజన్ అటవీశాఖ కార్యాలయములో జరుగును.

సం. ఇ. వేణుగోపాలరావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, నిర్మల్.

డిసెంబర్ 5 వరకు
ప్రతిరోజు సా॥ 8-30 గంటలకు
ప్రత్యేక మ్యాటిని.

మిస్సమ్మ

కా: ఎన్. టి. రామారావు,
సావిత్రి, నాగేశ్వరరావు.

ప్రభాత్
హైదరాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్లాజా - సికింద్రాబాద్.
ఫోన్: 6555.
2,000 సంవత్సరములలో కని విని ఎరుగని చిత్రము.
"రోడన్"
పేరెన్నికగన్న వేలాది నటవర్గముతో పంచరంగుల చిత్రము.
(Cima)

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad (A.P.)